RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 314 పేజీలు - 08 సోమవారం 06 అక్టోబర్ 2025

## విశాఖ బీచ్‌లో విదేశీయుడి మృతి

**తొలి అక్షరం/హైదరాబాద్: అక్టోబర్ 05:** సరదాగా గడిపేందుకు విశాఖ బీచ్‌కి వచ్చిన విదేశీయుల్లో అలల తాకిడికి ఇద్దరు కొట్టుకునిపోయి ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా మారిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. ఇటలీ నుంచి 16మంది పర్యాటకులు విశాఖలోని యారాడ బీచ్‌కు వచ్చారు. అక్కడ సముద్ర తీరం లోతు తెలియకపోవడంతో తీరంలో ఆడుకుంటూ సముద్రం లోపలికి వెళ్లారు. ఈక్రమంలో ఇద్దరు పర్యాటకులను అలలు ఒక్కసారిగా లోపలికి లాక్కునిపోయాయి. దీంతో వారి కేకలు విన్న స్థానికులు లైఫ్‌గార్డ్స్‌కు సమాచారం అందించారు. వెంటనే వారు కొట్టుకుపోతున్న ఇద్దరిని రక్షించి బయటకు తీసుకురాగా, అప్పటికే ఒకరు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.






## బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రక్షాళన సర్ పూర్తిపై సీఈసీ వ్యాఖ్య

**తొలి అక్షరం/పాట్నా, అక్టోబర్ 05:** బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) పూర్తి కావడం పట్ల ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ ఆదివారం సంతృప్తి వ్యక్తం చేశారు. 22 సంవత్సరాల తర్వాత బీహార్‌లో ఓటర్ల జాబితాను 'సర్' ప్రక్షాళణ చేసిందని ఆయన అభివర్ణించారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్‌లో తన పర్యటన ముగింపును పురస్కరించుకుని విలేకరుల మిగతా2లో...






## కోల్డ్రిఫ్ సిరప్‌తో 14 మంది చిన్నారుల మృతి..

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 05:** మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో దగ్గు సిరప్ కారణంగా దాదాపు 14 మంది చిన్నారులు మృతి చెందారు. ఈ క్రమంలో కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ అప్రమత్తమైంది. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు, ఆరోగ్యశాఖ కార్యదర్శులతో కీలక సమావేశం నిర్వహించనున్నది. ఈ భేటీలో మందుల నాణ్యత విషయంలో కీలకమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. సాయంత్రం 4 గంటలకు సీఎస్‌లు, ఆరోగ్య కార్యదర్శులు, ఔషధ నియంత్రణ దారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దగ్గు సిరప్ హేతుబద్ధమైన ఉపయోగం, ఔషధాల నాణ్యతపై సమావేశం నిర్వహించనున్నారు. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (CDSCO) సరేషన్ ఫార్మాస్యూటికల్స్ తయారుచేసిన దగ్గు మందు కోల్డ్రిఫ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఈ ఔషధం తీసుకున్న తర్వాత చాలా మంది పిల్లలు చనిపోయినట్లు గుర్తించిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంది. కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ CDSCO తమిళనాడు ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్‌కు లేఖ రాయనున్నది. చనిపోయిన పిల్లలలో మధ్యప్రదేశ్‌లోని చింద్వారా, రాజస్థాన్, మహారాష్ట్రకు చెందిన పిల్లలు ఉన్నారు. చిన్నారుల మృతి నేపథ్యంలో కేరళ, తెలంగాణ మిగతా2లో...

**కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం.. రాష్ట్రంలో ఆ దగ్గు మందు నిషేధం.**

**కోల్డ్రిఫ్ సిరప్.. 14 మంది చిన్నారుల మృతికి కారణమైన డాక్టర్ అరెస్ట్**

**మధ్యప్రదేశ్‌లోని చింద్వారాలో కోల్డ్రిఫ్ అనే దగ్గు సిరప్ తాగి 14 మంది చిన్నారులు చనిపోయిన సంగతి తెలిసిందే. కాగా ఆ సిరప్ సూచించిన డాక్టర్ ప్రవీణ్ సోనీని పరాసియా ప్రాంతంలో పోలీసులు అరెస్ట్ చేశారు**





## నిండు కుండలా నాగార్జున సాగర్.. 22 గేట్లు ఎత్తివేత

## బలగాల ఉపసంహరణకు ఇజ్రాయెల్ ఓకే..

- హమాస్ అంగీకరిస్తే తక్షణమే కాల్పుల విరమణ: ట్రంప్





## శ్రీశైలం ఆలయ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ఫోకస్



**తొలి అక్షరం/అమరావతి, అక్టోబర్ 05:** శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థానం అభివృద్ధిపై దేవదాయ, అటవీశాఖలతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ (ఆదివారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతిర్లింగం, శక్తిపీఠం కలిగిన దివ్యక్షేత్రంగా వెలుగొందుతున్న ఆలయ సమగ్రాభివృద్ధిపై చర్చించారు. ప్రతి ఏడాది లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నందున వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు. తిరుమల తరహాలోనే శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేలా కార్యాచరణకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆధ్యాత్మికంగా, పర్యాటక ప్రాంతంగా, పర్యావరణ పరంగా శ్రీశైలం ప్రాంతాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రచించాలని ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. దేవాలయ అభివృద్ధి కోసం 2 వేల హెక్టార్ల భూమిని దేవదాయశాఖకు కేటాయించేలా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. శ్రీశైల క్షేత్రానికి జాతీయ రహదారులను అనుసంధానించేలా ప్రణాళికలు చేయాలని మిగతా2లో...

## కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లారా జాగ్రత్త..

- హరీశ్‌రావు వార్నింగ్



**తొలి అక్షరం/హైదరాబాద్ : అక్టోబర్ 05:** ఎవరెవరు అధికారులు పోలీసోళ్లు ఇబ్బంది పెట్టిర్రో వాళ్ళందరి సంగతి చెబుతామని హరీశ్‌రావు హెచ్చరించారు. పోలీసులు, అధికారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పోయిన పదేళ్లు ఊకున్నాం.. ఈసారి అట్లుండదని అన్నారు. ఈసారి అభివృద్ధి చేస్తాం.. ఎక్స్‌ట్రాలు చేసిన అధికారులకు వడ్డీతో సహా చెల్లిస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన వాళ్లను అరెస్టు చేస్తున్నారని.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లారా జాగ్రత్త అని వార్నింగ్ ఇచ్చారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలంలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి మాజీ మంత్రి మిగతా2లో...



## ప్రతి 3 బాటిళ్లలో ఒకటి కల్తీ మందే..

- వైఎస్ జగన్ సంచలన ఆరోపణలు

**తొలి అక్షరం/అమరావతి, అక్టోబర్ 05:** ఏపీలో కల్తీ లిక్కర్‌పై సీఎం చంద్రబాబు నాయుడిపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ నిప్పులు కురిపించారు. చంద్రబాబు గారూ.. మద్యానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన మీరు, ఇప్పుడు నకిలీ లిక్కర్ వ్యవహారంలోనూ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నట్టున్నారని విమర్శించారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో మీ పార్టీ నాయకులు ఏకంగా కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీయే పెట్టి సప్లై చేసిన ఘటన రాష్ట్రంలో మద్యం అక్రమాలకు నిదర్శనంగా నిలుస్తోందని అన్నారు. రాష్ట్రానికి సంపద పెరగడం సంగతేమోకాని, లిక్కర్ సిండికేట్లతో, నకిలీ మద్యం తయారీల ద్వారా, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి మీ పార్టీ నాయకులు గడించిన అక్రమ సంపాదనను పైనుంచి కిందివరకూ వీరంతా పంచుకుంటున్నారని విమర్శించారు. వ్యవస్థీకృతంగా ఈ దందా కొనసాగుతోందని మిగతా2లో...

## విజయ్ ప్రచార రథం సీజ్ చేసిన పోలీసులు..



**తొలి అక్షరం/హైదరాబాద్: అక్టోబర్ 05:** ఇటీవల తమిళనాడులోని కరూర్ ప్రాంతంలో ప్రముఖ సినీ నటుడు, టీవీకే పార్టీ అధినేత విజయ్ నిర్వహించిన సభలో జరిగిన తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనలో 41 మంది మరణించగా, 80 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తమ మిగతా2లో...



## ఎంపి అభ్యర్థిగా రాజీందర్ గుప్తాను ప్రకటించిన ఆప్

**తొలి అక్షరం/హైదరాబాద్: అక్టోబర్ 05:** పంజాబ్ రాజ్యసభ స్థానానికి తమ అభ్యర్థిగా ప్రముఖ పారిశ్రామిక వేత్త రాజిందర్ గుప్తాను ఎంపిక చేసినట్లు ఆప్ ప్రకటించింది. ఎమ్మెల్యేగా గెలుపొందిన సంజీవ్ అరోరా రాజీనామా చేయడంతో రాజ్యసభ స్థానం ఖాళీ అయిన మిగతా2లో...

# బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రక్షాళన సర్ పూర్తిపై సీఈసీ వ్యాఖ్య

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 243 నియోజకవర్గాలలో ఒకరు చొప్పున ఓటరు నమోదు అధికారి(ఈఆర్‌ఓ) ఉన్నారని చెప్పారు. ఎస్ఐఆర్‌ని పూర్తి చేయడంలో వారికి 90,207 మంది బీఎల్ఓలు సాయపడ్డారని ఆయన తెలిపారు.

# కోల్డ్రిఫ్ సిరప్‌తో 14 మంది చిన్నారుల మృతి..

(మొదటి పేజీ తరువాయి)

సైతం ఈ సిరప్ వాడకాన్ని ఆపేయాలని హెచ్చరించింది. కోల్డ్రిఫ్ సిరప్ తయారీ కంపెనీపై తీవ్రమైన నేరాల కింద కఠిన చర్యలు తీసుకోవాలని సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (CDSCO) తమిళనాడు mFDA (ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్)ను కోరనున్నది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, గుజరాత్, తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్రల్లో ఫ్యాక్టరీలపై సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (CDSCO) దర్యాప్తు ప్రారంభించింది. ఈ సందర్భంలో సీడీఎస్‌సీవో దగ్గు సిరప్‌లు, యాంటీబయాటిక్స్, జ్వరం మందులు సహా 19 ఔషధాల నమూనాలను సేకరించింది. మధ్యప్రదేశ్‌లోని నెక్స్‌ట్రో డీఎస్ అనే మరో కంపెనీ నుంచి కాఫ్ సిరప్ నమూనాలను సేకరించి దర్యాప్తు చేస్తున్నది. సిరప్‌లు, యాంటీబయాటిక్స్, జ్వరం మందులు, ఒండాన్‌సెట్రాన్‌తో సహా మొత్తం 19 నమూనాలను సేకరించారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం వెంటనే కోల్డ్రిఫ్, నెక్స్‌ట్రో డీఎస్ సిరప్‌ల అమ్మకాలను నిషేధించింది. అదే కంపెనీ ఇతర ఉత్పత్తుల అమ్మకాలను నిలిపివేస్తూ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఈ నిషేధాన్ని ప్రకటించారు. రెండు సం.రాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు దగ్గు సిరప్ ఇవ్వవద్దని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలకు సూచించింది. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు, దగ్గు సిరప్‌ను వైద్యుల సలహా మేరకు, పరిమిత పరిమాణంలో, జాగ్రత్తగా మాత్రమే వాడాలని చెప్పింది. అదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం సైతం కోల్డ్రిఫ్ సిరప్ వాడకాన్ని నిషేధించింది. డైథిలిన్ గ్లైకాల్ (DEG) అనే విషపూరిత రసాయనం ఇందులో గుర్తించామని.. కిడ్నీలకు తీవ్రమైన హాని కలిగిస్తుందని.. ప్రాణాంతకం కావచ్చని పేర్కొంది. ప్రజలు ఈ సిరప్‌ను వాడకాన్ని నిలిపివేయాలని కోరింది.

# నిండు కుండలా నాగార్జున సాగర్.. 22 గేట్లు ఎత్తివేత

**తొలి అక్షరం/హైదరాబాద్ : అక్టోబర్ 05:** నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో జలాశయం నిండు కుండలా మారింది. దీంతో ప్రాజెక్టు 22 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో 2.27 లక్షల క్యూసెక్కులుగా ఉంది. సాగర్ కుడి కాల్వకు 10,040 క్యూసెక్కులను, ఎడమ కాల్వకు 8,896 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. సాగర్ పవర్ హౌస్‌కు 33,739 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 1.72 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 587.50 అడుగులుగా ఉంది. సాగర్ నీటినిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు, ప్రస్తుత నీటినిల్వ 305.80 టీఎంసీలుగా ఉంది.

# బలగాల ఉపసంహరణకు ఇజ్రాయెల్ ఓకే..

## • హమాస్ అంగీకరిస్తే తక్షణమే కాల్పుల విరమణ: ట్రంప్

**తొలి అక్షరం/వాషింగ్టన్: అక్టోబర్ 05:** రెండేండ్లుగా కొనసాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ముగింపునుకు మరో ముందడుగు పడింది. గాజా నుంచి బలగాలను ఉపసంహరించేందుకు ఇజ్రాయెల్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. హమాస్ కూడా దీన్ని అంగీకరిస్తే తక్షణమే కాల్పుల విరమణ అమల్లోకి వస్తుందని తెలిపారు. గాజాలో శాంతి స్థాపనకు ట్రంప్ ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 20 అంశాలతో కూడిన ప్రణాళికను ఇరు పక్షాల ముందు ఉంచారు. దీనికి ఇజ్రాయెల్‌తోపాటు హమాస్ కూడా అంగీకరించిన విషయం తెలిసిందే. ప్రణాళికలో తొలిదశలో భాగంగా గాజా నుంచి బలగాల ఉపసంహరణకు ఇజ్రాయెల్ అంగీకరించిందని ట్రంప్ వెల్లడించారు. దీనిని హమాస్‌కు కూడా పంపించామని, అంగీకరిస్తే తక్షణమే కాల్పుల విరమణ అమల్లోకి వస్తుందని చెప్పారు. దీంతో ఇజ్రాయెల్- హమాస్ మధ్య బందీలు, ఖైదీల అప్పగింత ప్రారంభమవుతుందని తెలిపారు. బందీల అప్పగింత తర్వాత బలగాలు ఉపసంహరణకు నిబంధనలు రూపొందిస్తామని తన ట్రూత్ సోషల్‌లో ఆయన పోస్టు చేశారు.

# శ్రీశైలం ఆలయ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు సీఎం చంద్రబాబు. శ్రీశైలంలోని పులుల అభయారణ్యం అభివృద్ధికి పలు సూచనలు చేశారు సీఎం చంద్రబాబు. భక్తుల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతున్న కారణంగా ఆలయ సమగ్రాభివృద్ధికి సత్వర చర్యలు అవసరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున భక్తులు వస్తున్న సందర్భంగా సౌకర్యాలు విస్తరించాలని పవన్ కల్యాణ్ మార్గనిర్దేశం చేశారు. శబరిమలతో సహా ఇతర ప్రముఖ దేవాలయాల్లో సౌకర్యాలను పరిశీలించి శ్రీశైలాన్ని అభివృద్ధి చేద్దామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# విజయ్ ప్రచార రథం సీజ్ చేసిన పోలీసులు..

(మొదటి పేజీ తరువాయి)

విచారణను వేగవంతం చేసింది. ఈ కేసు విచారణ కొనసాగుతుండగానే, విజయ్‌కు మరో షాక్ తగిలింది. కరూర్ సభ జరగడానికి కొన్ని గంటల ముందు విజయ్ ప్రచార రథం ఇద్దరు యువకులను ఢీకొట్టింది. వారు తీవ్రంగా గాయపడగా, ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, తాజాగా ఆ ప్రచార రథాన్ని స్వాధీనం చేసుకుని, డ్రైవర్‌ను విచారిస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# ఎంపి అభ్యర్థిగా రాజేందర్ గుప్తాను ప్రకటించిన ఆప్

(మొదటి పేజీ తరువాయి)

సంగతి తెలిసిందే. ఈ పదవిని భర్తీ చేసేందుకు అక్టోబర్ 24న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. ఎంపి పదవి కోసం రాజిందర్ గుప్తాను నామినేట్ చేయాలని రాజకీయ వ్యవహారాల కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ట్రైడెంట్ గ్రూప్ ఎమెరిటస్ చైర్మన్ అయిన రాజిందర్ గుప్తా ఇటీవల రాష్ట్రఆర్థిక విధానం మరియు ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్ష పదవికి మరియు కాళీదేవి ఆలయ సలహా కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. దీంతో ఆయనను రాజ్యసభకు పంపవచ్చనే ఊహాగానాలు ఊపందుకున్నాయి.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లారా జాగ్రత్త..

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు సమక్షంలో బీజేపీ నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత పన్నులేసుడు తప్ప కొత్తవి ఇచ్చిందేమీ లేదని హరీశ్‌రావు అన్నారు. మళ్లీ భూముల ధరలు పడిపోయాయని తెలిపారు. బీర్ల ధరలు, విస్కీ ధరలు పెంచిండని తెలిపారు. ఆడోళ్లకి ఫ్రీ బస్సు అన్నాడు.. మొగోళ్లకు డబల్ టికెట్ కొడుతున్నారని తెలిపారు. కేసీఆర్ తెచ్చిన పథకాలను బంద్ పెట్టిండు.. న్యూట్రిషన్ కిట్టు బందు.. కేసీఆర్ కిట్టు బందు.. బతుకమ్మ చీరలు బంద్ అయినాయన్నారు. కేసీఆర్ ఉండంగా ఎట్ల ఇచ్చిండు.. రేవంత్ రెడ్డి ఎందుకు బంద్ చేసిండు అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిది కేవలం దోచుకునే ప్రభుత్వమని విమర్శించారు. మల్ల ఎటు చూసినా కేసీఆర్ రావాలనే గాలి మొదలైందని హరీశ్‌రావు తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ప్యాకేజి తెస్తా ప్యాకేజీ తెస్తా అన్నాడు.. రేవంత్ రెడ్డి వచ్చి ప్యాకేజ్ ఇస్తా అన్నాడు అని తెలిపారు. వరదలు వచ్చి రోజులు దాటినా ఒక్క రూపాయి అయినా రేవంత్ రెడ్డి ఇచ్చాడా అని ప్రశ్నించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10,000 ఇస్తామన్నారని.. ఒక రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. తొందర్లో కాంగ్రెస్ బాకీ కార్డులు కూడా నియోజకవర్గానికి వస్తాయన్నారు. ప్రతి ఇంటికి బాకీ కార్డులను చేర్చాలని సూచించారు. ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద నెలకు 2500 ఇస్తానన్నాడని హరీశ్‌రావు తెలిపారు. 22 నెలలు నిండినై.. ఒక్కొక్క మహిళకు 55 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ బాకీ పడిందని అన్నారు. ఎవరైనా కాంగ్రెస్ వాడు ఊర్లకు వస్తే 55 వేల రూపాయలు ఇచ్చి మాట్లాడండి అని గల్ల పట్టి నిలదీయాలన్నారు. 200 పెన్షన్ 2000 చేసింది కేసీఆర్ అని తెలిపారు. కేసీఆర్ ఇస్తున్న రెండు వేల పెన్షన్‌ను నాలుగు వేలు చేస్తానని రేవంత్ రెడ్డి అన్నాడని గుర్తుచేశారు. అవ్వకిస్తా, తాతకిస్తా, కోడలికిస్తా అన్నాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో వృద్ధులకు 44వేల రూపాయలు బాకీ పడిందని అన్నారు. రైతుబంధు 15వేలు ఇస్తా అన్నారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 15 వేలు ఇచ్చిందా అని ప్రశ్నించారు. పోయిన యాసంగికి 3 ఎకరాలకు ఇచ్చి మిగితా ఎగ్గొట్టిండని విమర్శించారు. కౌలు రైతుకి ఇస్తా, రైతుకి ఇస్తా అన్నాడని తెలిపారు. రైతుకు లేదు.. కౌలు రైతుకు లేదని అన్నారు. ఒక సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నాడని.. కానీ 5 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి అంటే చీఫ్ మినిస్టర్ కాదు.. కటింగ్ మాస్టర్ అని ఎద్దేవా చేశారు. పథకాలు కటింగ్ పెడుతాడు. కేసీఆర్ కట్టిన బిల్డింగ్ లకు రిబ్బన్ కత్తిరిస్తారని అన్నారు. ప్రజలకు పాలేందో నీలేవో తెలిసిపోయిందన్నారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా 100 సీట్లు బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రతి 3 బాటిళ్లలో ఒకటి కల్తీ మందే..

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. మీ లిక్కర్ సిండికేట్లకు, గ్రామస్థాయి వరకూ విస్తరించిన బెల్టుషాపుల మాఫియాలకు, కల్తీ మద్యం వ్యాపారానికి అడ్డురాకూడదనే ఉద్దేశంతోనే ఒక వ్యూహం ప్రకారం మీరు ప్రభుత్వ మద్యం దుకాణాలపై విష ప్రచారం చేశారని వైఎస్ జగన్ అన్నారు. ఉద్దేశపూర్వకంగా వాటిని తీసివేసి, వాటి స్థానంలో మీ సిండికేట్లకు అప్పగించారని అన్నారు. మద్యం దుకాణాలు టీడీపీ వాళ్లవే అని తెలిపారు. బెల్టుషాపులు టీడీపీ వాళ్లవే అని పేర్కొన్నారు. ఇల్లీగల్ పర్మిట్ రూమ్‌లు టీడీపీ వాళ్లవే అని ఆరోపించారు. అక్రమ మద్యం తయారీ దారులు కూడా టీడీపీ నేతలే అని.. వాళ్లు తయారుచేస్తారు, ఆ తయారు చేసిన దాన్ని మీ వాళ్లే, మీ షాపులద్వారా, మీ బెల్టుషాపుల ద్వారా అమ్ముతారని తెలిపారు. అలా వచ్చిన డబ్బును వాటాలు వేసుకుని పంచుకుంటారన్నారు. రాష్ట్రంలో ప్రతి మూడు బాటిళ్లలో ఒకటి కల్తీ మద్యమేనన్న వార్తలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయని మండిపడ్డారు. లిక్కర్ వ్యవహారంలో మీ వ్యవస్థీకృత నేరాల ద్వారా ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఏర్పడ్డమే కాదు, ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన డబ్బును మీరు దోచుకుంటున్నారని ఆరోపించారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దుచేసి విచ్చలవిడిగా మద్యం విక్రయాలను పెంచారని అన్నారు. మార్ట్‌లు పెట్టారు, తిరిగి మళ్లీ ఇల్లీగల్ బెల్టుషాపులు తెరిచారు, ప్రతి వీధిలోనూ పెట్టారు, రాత్రిపగలు తేడాలేకుండా లిక్కర్ అమ్మడం మొదలుపెట్టారు. ఇల్లీగల్ పర్మిట్ రూమ్‌లు తెరిచారని మండిపడ్డారు. ఇంత విచ్చలవిడిగా తాగిస్తున్నా సరే, CAG నివేదికల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి ఐదు నెలల్లో, అంటే ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారానే లిక్కర్ అమ్మకాలు ఉన్నప్పుడు రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయం ?6,782.21 కోట్లు కాగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి ఐదు నెలల్లో, విచ్చలవిడిగా లిక్కర్ అమ్మినా సరే ఆదాయం ?6,992.77 కోట్లు మాత్రమే వచ్చిందని అన్నారు.. కేవలం 3.10% వృద్ధి మాత్రమే ఉందన్నారు. ఎక్కడైనా ప్రతిఏటా సహజంగా వచ్చే 10% పెరుగుదల కూడా రాలేదని.. అంటే దీని అర్థం, ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయాన్ని, సిండికేట్ల రూపంలో, కల్తీ లిక్కర్ తయారీ రూపంలో మీ ముఠా కొట్టేస్తున్నట్టేగా అర్థమని ప్రశ్నించారు. కల్తీ లిక్కర్ వ్యవహారాలు కొన్ని నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా వెలుగుచూస్తున్నాయని వైఎస్ జగన్ తెలిపారు. ఉత్తరాంధ్రలోనూ, గోదావరి జిల్లాల్లోనూ, ఇప్పుడు రాయలసీమలోనూ ఈ ఘటనలు బయటకు వచ్చాయన్నారు. కానీ విచారణ, దర్యాప్తు తూతూమంత్రంగానే సాగుతున్నాయన్నారు. దీనికి కారణం.. ఈ అక్రమాల వెనుక ఉన్నది మీ బినామీలు అయిన మీ టీడీపీవాళ్లే అని ఆరోపించారు. దీన్ని అరికట్టాలన్న చిత్తశుద్ధి ఉండి ఉంటే, ఇవాళ ములకలచెరువు ఘటన తర్వాత సప్లై చేసిన మద్యం షాపుల్లోనూ, బెల్టుషాపుల్లోనూ విస్తృతంగా తనిఖీలు జరిగి, కల్తీ బాటిళ్లను పట్టుకునేవారన్నారు. కానీ అలా జరగలేదని తెలిపారు. పైగా దీనికి కారకులైన వారిని రక్షించే ప్రయత్నం చేశారని వైఎస్ జగన్ మండిపడ్డారు. అన్నమయ్య జిల్లా స్థాయి ముఖ్యనేత, టీడీపీ ఇన్‌ఛార్జి కనుసన్నల్లో ఈ కల్తీమద్యాన్ని తయారు చేస్తే, వీరిని తప్పిస్తూ తూతూమంత్రంగా కేసు నమోదు చేశారన్నారు. ఈ కేసులో నిందితుడు, టీడీపీ ఇన్‌ఛార్జి అనచరుడు మద్యం దుకాణం వైపు అధికారులెవ్వరూ కన్నెత్తిచూడలేదన్నారు. ఈ నేరాన్నంతటినీ విదేశాల్లో ఉన్న మరోవ్యక్తిపైకి తోసేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అసలు సూత్రధారులను కాపాడేలా స్కెచ్ వేసి, మీరు ఇచ్చిన ఆదేశాల మేరకు, మీ కార్యాలయ డైరెక్షన్‌లో రాత్రికి రాత్రే కేసు మార్చేశారన్నారు. దీనికి కారణం, ఈ దందాకు మీ నుంచి, మీ చెప్పుచేతల్లో ఉన్న వ్యవస్థలనుంచి పూర్తి సహాయ సహకారాలు ఉన్నాయి కాబట్టే అని అన్నారు. మీ సొంత ఆదాయాలకోసం ఇలా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం న్యాయమేనా అని నిలదీశారు.

# తుస్సుమన్న ఫ్రీ బస్సు పథకంతో దివాళా తీసిన ఆర్టీసీ: కేటీఆర్




**తొలి అక్షరం/హైదరాబాద్ : అక్టోబర్ 05:** సిటీ బస్సు చార్జీల పెంపుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జంటనగరాల్లో బస్ చార్జీల పెంపు నిర్ణయం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకేసారి ఏకంగా రూ.10 పెంచి పేద, మధ్య తరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని సీఎం నిర్ణయించారని ధ్వజమెత్తారు. చార్జీల పెంపుతో ప్రయాణికుడిపై నెలకు రూ.500 అదనపు భారం పడుతుందని చెంపారు. బడుగు జీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. కనీస చార్జీపై 50 శాతం ధర పెంచడం అసమర్థ విధానాలకు నిదర్శనమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ ప్రజలపై కక్ష పెంచుకున్నారని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'సిటీ బస్సు చార్జీలను ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఒకేసారి 10 రూపాయలు పెంచి జంట నగరంలోని పేద మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని చూస్తున్న రేవంత్ రెడ్డి నిర్ణయాలు దుర్మార్గమైనవి. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో అల్లాడుతున్న తరుణంలో.. ప్రతి ప్రయాణికుడిపై నెలకు 500 రూపాయల అదనపు భారం మోపితే బడుగుజీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రే సమాధానం చెప్పాలి. ఇప్పటికే విద్యార్థుల బస్ చార్జీలు, టీ-24 టిక్కెట్ చార్జీలను పెంచింది చాలదన్నట్టు.. ఇప్పుడు కనీస చార్జీపై కనికరం లేకుండా 50 శాతం టిక్కెట్టు ధరలను పెంచడం రేవంత్ అసమర్థ విధానాలకు నిదర్శనం. రాజధానివాసుల నడ్డివిరిచి ప్రతినిత్యం దాదాపు కోటి రూపాయల భారం మోపాలని చూస్తున్న ముఖ్యమంత్రి హైదరాబాద్ ప్రజలపై కక్ష పెంచుకుంటున్నట్టు అర్థమవుతోంది. తుస్సుమన్న ఫ్రీ బస్సు పథకంతో దివాళా తీసిన ఆర్టీసిని గట్టెక్కించాల్సిందిపోయి, సామాన్య ప్రయాణికుల నడ్డి విరచాలని చూడటం క్షమించరానిది.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.



# హైదరాబాద్ - విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్..

**తొలి అక్షరం/హైదరాబాద్ : అక్టోబర్ 05:** దసరా సెలవులు ముగియడంతో.. గ్రామాల నుంచి హైదరాబాద్ నగరానికి ప్రజలు తిరుగు పయనమయ్యారు. దీంతో హైదరాబాద్ నగరానికి వచ్చే అన్ని రహదారులు వాహనాలతో రద్దీగా మారాయి. మరి ముఖ్యంగా హైదరాబాద్ - విజయవాడ హైవేపై వాహనాల రద్దీ పెరిగింది. కిలోమీటర్ల మేర వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. కార్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రయివేటు వాహనాలు ఒకదాని వెంట మరొకటి బారులు తీరాయి. దీంతో చిట్యాల, చౌటుప్పల్, పంతంగి టోల్ ప్లాజా వద్ద రద్దీ నెలకొంది. వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. మరోవైపు ప్రయాణికుల తో ఆర్టీసీ, ప్రయివేటు బస్సులు కిక్కిరిసిపోయాయి. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాలను పోలీసులు క్రమబద్ధీకరిస్తున్నారు.

# తెలంగాణలో మళ్లీ భారీ వర్షాలు.. హెచ్చరించిన వాతావరణశాఖ



**తొలి అక్షరం/హైదరాబాద్ : అక్టోబర్ 05:** తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకావం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదివారం నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. సోమవారం పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బుధవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణశాఖ.

## సరస్వతీ విద్యాలయం పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజు సరస్వతీ విద్యాలయం పాఠశాలలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్యని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తొర్ర విష్ణు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్నిటికన్నా ఉత్తమమైన వృత్తి కావున అందరు ఉపాధ్యాయులు అబ్దుల్ కలాంని ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాలని అన్నారు. దేశ నిర్మాణంలో ఉపాధ్యాయ వృత్తి మరువలేనిది అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు ఐలయ్య , చెరుకు విష్ణు,యాసిన్,సుధాకర్ , లలిత,మహేశ్వరి,సంతోష,సంధ్య, మాధవి,కృష్ణవేణి,గంగా, లక్ష్మి,రేణుకా,ఉపేంద్ర,లావణ్యలు పాల్గొన్నారు.

## ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామాభివృద్ధి చేస్తా గూడె మధుసూదన్ యాదవ్ స్పష్టం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాలడుగు గ్రామ పంచాయతీ సర్పంచ్ రిజర్వేషన్ జనరల్ మహిళ కావడంతో ఎన్నికల బరిలో ఉంటానని బీజేపీ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ తన భార్యను సునీతని నిలబెడుతున్నట్టు స్పష్టం చేశారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని రాజకీయపార్టీ ఏ ఒక్క సామజిక వర్గనికి చెందిన వాడిని కాదు నేను ఒక విద్యావంతుడుగా కరోనా కష్టకాలం నుండి నా వంతు సహాయంగా వారం రోజులు పాటు కూరగాయలు గ్రామం మొత్తం పంపిణీ చేశాము. స్నేహ పూర్వకంగా గ్రామ ప్రజల అందరిలో కలిసిపోయే మనస్తత్వం గలవాడినని అన్నారు. గ్రామంలో అత్యధిక ఓటర్లు ఉన్న సామాజిక వర్గంలో మంచి పేరు ఉండటంతో పాటు యువకుడునీ కావడం, యువకులతో మంచి పరిచయాలు ఉండటం కలిసి వచ్చే అంశాలు అని ఆయన అన్నారు. వ్యాపారం రీత్యా పట్టణంలో ఉండటం,గ్రామ ఉద్యోగస్తులతో పరిచయాలు మా కుటుంబానికి గ్రామంలో కులాల పరంగా సత్సంబంధాలు ఉండటం సానుకూలంగా మారతుందని ధీమా వ్యక్తం చేశారు. అతికొద్దీ కాలంలోనే ఇటీవల జాతీయ పార్టీ బీజేపీ మండల అధ్యక్షుడుగా ఎన్నికవ్వడం మండలంలో గ్రామ పంచాయతీని గెలిచి పార్టీకి బహుమతిగా ఇస్తాను. ఇప్పుడు రిజర్వేషన్ జనరల్ మహిళ అయినప్పటికీ ఈ అవకాశాన్ని వదులుకునే ప్రసక్తే లేదని మరల రిజర్వేషన్లు మార్పు జరిగి ఓసీ అయినప్పటికీ పోటీ తధ్యమని గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామానికి చెందినటువంటి పల్లెర్ల హర్షిత్ (నాని)మరణించినందున వారి కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సానుభూతి తెలిపి వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ ,మాజీ వైస్ ఎంపిపి బూడిద రాములు, బిఆరెస్ గ్రామశాఖ అధ్యక్షులు లగ్గాని రంగయ్య, బిజ్జాల సోమరాజు ,దుంపల కిష్టరెడ్డి, లగ్గాని లక్ష్మీనారాయణ ,కంసాని రాంరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం 20 గ్రామాల సర్వసభ్య సమావేశం ఏర్పాటు ఘనంగా జరిగినది





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 05:** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (టిఆర్కేఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంతి రావు,ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్, కోశాధికారి ఆమంచి రాజలింగం నాయకత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ ,ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, కోశాధికారి తాదూరి ఆంజనేయులు,డిసిఎం మరియు ప్రచార కార్యదర్శి గుమ్మడెల్లి భాస్కర్,రాష్ట్ర వృత్తిదారుల ప్రధాన కార్యదర్శి గంగదారి జంగయ్య ఆదేశాల మేరకు గుండాల మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. గుండాల మండలం ఫాదర్ ఫ్రాన్సిస్ మెమోరియల్ స్కూల్ నందు ముందుగా రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడమైనది. తదనంతరం గుండాల మండలం సర్వసభ్య సమావేశంనకు ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్,జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, కోశాధికారి తాదూరి ఆంజనేయులు డిసిఎం, ప్రచార కార్యదర్శి గుమ్మడెల్లి భాస్కర్ మరియు రాష్ట్ర వృత్తిదారుల విభాగం ప్రధాన కార్యదర్శి గంగదారి జంగయ్య పాల్గొని మండల కమిటీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గుండాల మండలం అధ్యక్షులు ఎలగందుల నవీన్, ప్రధాన కార్యదర్శి పాలబిందెల సత్తయ్య, కోశాధికారి ఎలగందుల వీరస్వామి, ఉపాధ్యక్షులు ఎలగందుల మల్లయ్య, గౌరవాధ్యక్షులు కొలిచెలిమి అబ్బయ్య, వృత్తి విభాగం సిలివేరు రాజు, రాజకీయ విభాగం పాలబిందెల లక్ష్మయ్య, ప్రచార కార్యదర్శి ఎలగందుల వేణు ఉద్యోగ విభాగం రావులకొల్లు ప్రశాంత్, లీగల్ సెల్ విభాగం నుండి ఎలగందుల శ్రీధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ మాట్లాడుతూ కుమ్మరులను ఐక్యత చేయడమే మా లక్ష్యం అని అన్నారు. ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలి అని అన్నారు.

## కొరటికల్‌లో శాలివాహన సంఘం ఎన్నిక



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కొరటికల్ గ్రామంలో శాలివాహన (కుమ్మరి)సంఘాన్ని ఎన్నుకోవడం జరిగింది. సభ్యులు అందరూ కలిసి కమిటీ సభ్యులను ఎన్నుకోవడం, సంఘం ఆధ్వర్యంలో చిట్టి ఏర్పాటు చేయడం జరిగింది. సంఘం అధ్యక్షులుగా నరకుడు బిందెల అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా నరకుడు బిందెల సైదులు, సహాయ కార్యదర్శిగా నరుకుడు బిందెల సత్యపాల్, కోశాధికారిగా నరకుడు బిందెల అబ్బులు, సహాయ కోశాధి కారిగా నరుకుడు బిందెల శ్రీహరి,గౌరవ అధ్యక్షులుగా నరకుడు బిందెల సత్తయ్య,నరుకుడు బిందెల బుచ్చయ్య,ఉపాధ్యక్షులుగా నరుకుడు బిందెల ఇస్తారి, నరకుడు బిందెల నరసింహ, నరకుడు బిందెల శ్రీను,నరుకుడు బిందెల సుధాకర్,కార్యవర్గ సభ్యులుగా నరుకుడు బిండేల సిద్ధులు,నరుకుడు బిందెల శంకర్,నరుకుడు బిందెల సత్యనారాయణ,నరుకుడు బిందెల నాగరాజు,నరకుడు బిందెల ప్రవీణ్,నరుకుడు బిందెల నవీన్,నరుకుడు బిందెల మల్లిఖార్జున్,నూతనంగా ఎన్నుకోబడిన కొరటికల్ శాలివాహన సంఘం(కుమ్మరి) కుమ్మర్ల హక్కుల పరిరక్షణకు పోరాడుతుందని,కమిటీ నిర్ణయాలను సాధించే దిశగా నిరంతరం కృషిచేస్తుందని, అందుకు సభ్యుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజే స్తూ నూతనంగా ఎన్నుకోబడిన కమిటీకి మండల, రాష్ట్ర కమిటీలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఎమ్మార్పీఎస్ ఆలేరు పట్టణ నూతన కన్వీనర్గా పుల్లూరి రవి కుమార్ మాదిగ నియామకం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పట్టణంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ కందుల నర్సింగ్ రావ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మార్పియస్ ఆలేరు మండల ఇంచార్జ్ ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగలు మాట్లాడుతూ ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ,ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగల ఆదేశానుసారం ఎమ్మార్పియస్ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఆలేరు మండలంలో అన్ని గ్రామాల్లో నూతన ఎమ్మార్పియస్ శాఖలు ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగా ఆలేరు పట్టణ నూతన కన్వీనర్గా పుల్లూరి రవి కుమార్ మాదిగను,కో కన్వీనర్లుగా పర్రె దయాకర్ మాదిగ,రామగాళ్ల భాస్కర్ మాదిగ,గజ్జెల్లి నర్సింహులు మాదిగలను నియమించి నియామాక పత్రం అందజేయడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాదిగ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యత ప్రకారం ఆలేరు పట్టణంలో ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పియస్ ను బలోపేతం చేస్తానని నియమించిన నాయకులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పియస్ ఆలేరు మండల కన్వీనర్ కందుల నర్సింగ్ రావ్ మాదిగ,వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు జాలపు సిద్దారెడ్డి, పుల్లూరి రవి మాదిగ,పర్రె దయాకర్ మాదిగ,రామగాళ్ల బాస్కర్ మాదిగ,గజ్జెల్లి నర్సింహులు మాదిగ,వినోద్ మాదిగ,భిక్షపతి మాదిగ,కరణ్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

**అభివృద్ధి పనులను చూసి ఓట్లు వేస్తారు**

**నియోజకవర్గంలో కొన్ని వేల కోట్ల రూపాయలు అభివృద్ధి చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే**

**బిఆర్ఎస్ మండల మాజీ యూత్ అధ్యక్షుడు బండి రమేష్**



**తొలి అక్షరం/నర్సింహులపేట, అక్టోబర్ 5:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీచేసే అభ్యర్థులను గెలిపించడం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని బిఆర్ఎస్ మండల మాజీ యూత్ అధ్యక్షుడు బండి రమేష్ పిలుపునిచ్చారు. అనంతరం తొలి అక్షరముతో ఆదివారం ఆయన మాట్లాడుతూ.స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం ప్రతి నాయకుడు కృషి చేయాలని సూచించారు. బిఆర్ఎస్ పాలనలో అమలైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, అరాచక పాలనను ప్రజల ముందుంచాలని అన్నారు. జెడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలను బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ తమ రెండేళ్ల పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పార్టీ నాయకులు ఐక్యంగా పని చేస్తే బిఆర్ఎస్ విజయం ఖాయమని ఆయన అన్నారు డోర్నకల్ నియోజకవర్గంలోని కొన్ని వేల కోట్ల రూపాయలు అభివృద్ధి చేసిన ఘనత ఒక డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అని ఆయన అన్నారుస్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ప్రతి గ్రామం లో సర్పంచులు ఎంపీటీసీలు గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు

## తాళ్ల నర్సిరెడ్డి దశదిన కర్మకార్యక్రమానికి హాజరైన నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము



**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 5:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన తాళ్ల నర్సిరెడ్డి వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులు అర్పించి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్న. నెక్కొండ మండల పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, మరియు వరంగల్ జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు కారింగుల సురేష్, రావుల భాస్కర్ రెడ్డి, దుగ్గి వెంకట్ రెడ్డి, డోలి రవి, తాళ్ల వెంకట్ రెడ్డి, తాళ్ల భూపతిరెడ్డి, తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, తాళ్ల సాంబిరెడ్డి, పాల్గొన్నారు.

## పేదింటి ముస్లిం కుటుంబానికి పెళ్లికి భరోసా,ఆర్థిక చేయూత అందజేసిన కేహెచ్ఆర్ ఫౌండేషన్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంపల్లెర్ల గ్రామానికి చెందిన పేదింటి ముస్లిం కుటుంబమైన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దివంగత షేక్ జహంగీర్ కుమార్తె పెండ్లికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000 రూపాయలను గ్రామ మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అందజేశారు. యూత్ నాయకులు దండు నవీన్,షేక్ హఫీజ్,సుశాంత్ పాల్గొన్నారు.

## కూరెళ్ల గ్రామంలో కుమ్మరి సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరేళ్ళ గ్రామంలో కుమ్మరి సంఘం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా మారుపాక నరసింహ,ఉపాధ్యక్షుడిగా మారుపాక ఐలయ్య,కార్యదర్శిగా మారుపాక పరశురాములు, కోశాధికారి మారుపాక యాదయ్య,గౌరవ అధ్యక్షులు నిమ్మనగోటి మల్లయ్య,కార్యవర్గ సభ్యులుగా మారుపాక సత్తయ్య, మారుపాక అంజయ్య,మారుపాక మల్లేష్,నిమ్మన గోటి మల్లయ్య, మారుపక మల్లేష్,నిమ్మనగోటి నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండగ సందర్భంగా మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 05:** జూబ్లీహిల్స్ లో దసరా పండుగ సందర్భంగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిని వారి నీవాసంలో మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ క్యామ మల్లేష్,తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సన్నాహక సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 05:** ప్రజాభవన్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరై నేతలకు మార్గదర్శక సూచనలు చేశారు. సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్,రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కార్పొరేషన్ చైర్మన్లు,స్థానిక డివిజన్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న టీపీసీసీ. ఉప ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు దిశా నిర్దేశం చేసిన టీపీసీసీ అధ్యక్షులు.



## కాంతమ్మ పార్థివదేహానికి నివాళు లర్పించిన ఎంపీ పోరిక బలరాం నాయక్






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 5:** దొంతి కాంతమ్మ పార్థివ దేహానికి పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ నివాళులర్పించారు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ శనివారం మృతిచెందగా ఆదివారం హన్మకొండ లోని వారి నివాసంలో కాంతమ్మ పార్థివదేహానికి పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాడితో పాటు ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు వైద్యులు జాటోత్ రామచంద్ర నాయక్ ఉన్నారు. దొంతి మాధవరెడ్డిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్‌లో క్రీడాకారులను ప్రోత్సహించాలి

- క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కలిగిన బోడ రవీందర్ నాయక్.

- క్రీడల్లో శ్రీలంకకు వెళ్లేందుకు దాతల కోసం ఎదురు చూపులు


Reg. No: DRMY/SOR/68/2025-2026

The PARA THROW BALL FEDERATION OF INDIA (R)
Recognized By Paralympic Committee Of India
(Affiliated to World Para Throwball Federation - Regd)
(Affiliated to Asian Para Throwball Federation - Regd)

Dr. V. Albert Premkumar, President, Founder & Secretary General, World Para Throwball Federation
K. Srinivas Kumar, General Secretary
C.Samuel, Treasurer

Rtn.MD. Saran, Vice President; Subendra, Organizing Secretary; Mukesh Kanchan; Tsering Choekyi, Joint Secretary; Dheeraathi Mahesh, Co-Ordinator; Renuka, Joint Secretary; Gowthaman Rajaram, EC Member; Vasudevaki. S, EC Member; Dr. Nirmala Devi, Classifier; Gyanender Singh, Technical Director; Mahendra Pratap Singh, International Affairs; Anil Singh Rana, EC Member; C. Poonkodi, EC Member; Manjula Lamani, EC Member; Maveen Khan, EC Member; Pizada Sayed.N.H.S, EC Member; Sheshadri, EC Member; C. Daniel, IT Wing, Co-Ordinator; D. Mohan Kumar, EC Member; Suganya.R, Mind & Body Holistic Coach

To,
The General Secretary,
Telangana Para Throwball Association

Date: 04.09.2025
Ref No: 300/PTFI25

Subject: Intimation – Selection for the 1st South Asian Para Throwball Championship

It gives me great pleasure to inform you that the following players have been selected by the PTFI Selection Committee from the Selection Camp to participate in the 1st South Asian Para Throwball Championship, scheduled to be held from 8th to 10th December 2025 at the Indoor Stadium, Rathnapura, Sri Lanka.

1. BODA RAVINDER - TELANGANA

We kindly request you to grant on-duty support to the selected players for participating in the championship.

Please note that the PTFI will not provide any financial assistance for participation, as we do not receive government grants for this purpose. Therefore, the entire expense must be borne by the individual player or their respective State Association/Unit.

Total Cost: ₹59,000.00
(Includes: Flight, Visa, Hotel Accommodation, Food for 8 Days, Transportation, Entry Fee, Registration, Coaching Camp & T-Shirts)

Payment Details:
- Last Date for Registration & Advance Payment (₹30,000): 28th September 2025
- Balance Amount (₹29,000): To be paid on or before 10th November 2025

Note:
- Registration & Advance Payment are non-refundable.
- If the advance payment is not received by 1st September 2025, the selection will be cancelled, and reserved players will be selected in their place.
- All selected players must report on 7th December 2025 in Chennai.

Payment to be made to
The Para Throwball Federation of India
A/c no 27831101000152
Union Bank of India
Branch; Kurumbapalayam
IFSC. UBIN0827835

With Regards
K. Srinivas Kumar, General Secretary, The PTFI
Subendra Kothari, Chairmen, Selection Committee




**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అజ్మీరా మంగ్య నాయక్ తండా గ్రామము లోని మామిడి తోట తండాకు చెందిన బోడ రవీందర్ నాయక్ మొదటి నుంచి చదువు తో పాటు ఆటల పట్ల ఆసక్తి ఎక్కువశ్రీలంక కు వెళ్లేందుకు దాతల కోసం ఎదురుచూపులు,2024 తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన సీఎం కప్ ఆటలలో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది,ఇటీవల తమిళనాడు లో జరిగిన పారా త్రో బాల్ ఛాంపియన్ షిప్ లో 2025 లో అత్యుతమ ప్రతిభ కనబర్చి బెస్ట్ ప్లేయర్ గా నిలిచారు. శ్రీలంక దేశంలో నిర్వహించే మొదటి సౌత్ ఎషియన్ త్రో బాల్ ఛాంపియన్ షిప్ కు ఎంపికయ్యారు,అందుకు గాను దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించగలరని, వేడుకుంటున్నారు.సహాయం చేయాలనుకునే దాతలు 9177143367 కు ఫోన్ పే , గూగుల్ పే ద్వారా అయినా అందించగలరని పత్రికా ముఖంగా మనవి చేస్తున్నాడు.

## నేడు టియుజెఎసి రాష్ట్ర కమిటీ సమావేశం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 05:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల కు రావలసిన హక్కుల కోసం రాజకీయ పార్టీలపై ఎలా ఒత్తిడి చేయాలి అనే అంశంపై రాష్ట్ర కమిటీ సమావేశం సోమవారం ఉదయం పదిన్నర గంటలకు హైదరాబాద్ చిక్కడపల్లి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి అధ్యక్షతన జరుగు సమావేశం ఉన్నందున రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ముఖ్యులు హాజరు కావలసిందిగా టియుజేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రమాదవశాత్తు జారిపడి కూలి మృతి



**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 05:** ములుగు జిల్లా కేంద్రంలో ఆదివారం విషాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. కొత్తగా నిర్మిస్తోన్న కలెక్టరేట్ భవనం వద్దకు వెంకటాపూర్ కు చెందిన సిరిపెల్లి రాజయ్య(42) కూలి పనికి వెళ్లాడు. ఈ క్రమంలో భవనంపై ఇనుప పైపు మోస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందాడని వైద్యులు ధ్రువీకరించారు. కుటుంబీకులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

## ఎంపీటీసీ అభ్యర్థిగా చిన్ననాగారం రాజకీయాల్లో మద్దెల సుధాకర్ పేరు బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ

### నాకు అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 5:** చిన్ననాగారం గ్రామ రాజకీయాల్లో మారుమోగుతున్న పేరు – మద్దెల సుధాకర్! గ్రామ పార్టీ అధ్యక్షుడిగా ఇప్పటికే ప్రజల మన్ననలు పొందిన ఆయనను బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా రంగంలోకి దింపేందుకు నేతల్లో సీరియస్ చర్చలు జరుగుతున్నాయి.సుధాకర్ కుటుంబం గ్రామ రాజకీయాల్లో ఓ ప్రేరణ. ఆయన తండ్రి మద్దెల యాకయ్య ఒకప్పుడు గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు, తర్వాత పీఎసిసీఎస్ డైరెక్టర్ మరియు కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ హెూదాల్లో ప్రజాసేవలు అందించారు. ప్రస్తుతం ఆయన అన్న మద్దెల కరుణాకర్, వార్డ్ సభ్యుడిగా, ఇన్‌ఛార్జ్ ఉపసర్పంచ్‌గా బలమైన నాయకత్వం చూపిస్తున్నారు. ఈ రాజకీయ వారసత్వం మధ్యలో ఇప్పుడు అందరి చూపులూ సుధాకర్‌పైనే నిలిచాయి. పార్టీ వర్గాల్లో చర్చ ఇదే – “ఈసారి ఎంపీటీసీ బరిలో సుధాకర్ ఉంటే ఫలితం ఖాయం!”ఈ వదంతులపై తొలి అక్షరం రిపోర్టర్ తో స్వయంగా స్పందించిన సుధాకర్,“నాకు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక సమాచారం లేదు. కానీ పార్టీ ఏ విధంగా ఆదేశిస్తే ఆ విధంగానే పని చేస్తాను. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో మా శంకర్ నాయక్ కి కుడి భుజంలా నిలబడ్డాను. భవిష్యత్తులో కూడా అదే నిబద్ధతతో ముందుకు సాగుతాను,” అని స్పష్టం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

- అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు
- ప్రజలు చైతన్యవంతులై అన్ని గమనిస్తున్నారు..
- ప్రతిపక్ష పార్టీగా ప్రజల పక్షాన మేము ఎప్పుడు అండగా ఉంటాం...



**తొలి అక్షరం/మాడుగుల పల్లి/ అక్టోబర్ 5:** మాడుగుల పల్లి మండల కేంద్రంలో, గల %ఎంచీ% గార్డెన్స్ లో స్థానిక సంస్థల సన్నాహ సమావేశంలో, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు , మరియు నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి , నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ హాజరయ్యారు , ఈ సందర్భంగా కార్య కర్తలతో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుంది అంటూ 22 నెలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఒక్కవ్యక్తికీ పడ్డ బాకీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేయండి అంటూ వచ్చే కాంగ్రెస్ నాయకుల నుండి వసూల్ చేయాలంటూ కాంగ్రెస్ బాకీ కార్డు ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించాలని సూచించారు, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి కేసీఆర్ పరిపాలన కంటే మేము అద్భుతంగా చేస్తామని మాకు అవకాశం ఇవ్వండి అంటూ ప్రజలల్లోకి వెళ్ళి ఆరు గ్యారెంటీలు 420 హామీల కార్డు ఇచ్చి ప్రజలను అత్యాశకు గురి చేసి ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి రావడం జరిగింది.100 రోజులో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా గ్యారెంటీలు అమలు చేయలేదు.రైతులకి ఇస్తామని చెప్పిన రైతుబంధు ఇవ్వలేదు, రైతు ఋణమాఫీ చేయలేదు పైగా రైతు రాజు చేస్తామని చెప్పి రైతులను రోడ్డు మీద నిలబెట్టారు.మహిళలకు ఇస్తామన్నా రూ. 2500/- ఇవ్వలేదు, వృద్ధులకు, వితంతువులకి, వికలాంగులకి పెన్షన్స్ పెంచనులేదు, కళ్యాణలక్ష్మీ లక్ష రూపాయలు తులం బంగారం ఇస్తామని ఆశ పెట్టిండు.కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి మాటలకు,ఆశపడ్డ మా మహిళా సోదరీమణులు బోల్తాపడ్డారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలల్లో చేసిన అప్పుల లెక్కలు కనిపిస్తున్నాయి కానీ రాష్ట్రంలో మాత్రం అభివృద్ధి సున్నా.ప్రజలు చైతన్యవంతులైన్నారు, అని గమనిస్తున్నారని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటేయ్యండి అంటూ వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇదిగో మా బాకీ కార్డు, మాకు రావాల్సిన బాకీ ఇవ్వండి అంటూ అడగాలని ఈ సందర్భంగా కోరారు.ఇట్టి కార్యక్రమంలో, పలుట్ల బాబయ్యా, మోసిన్ అలీ, నవీన్ రెడ్డి, రాములు గౌడ్, పోకల రాజు ,శ్రీనివాస్ రెడ్డి ,పగిళ్ల సైదులు, నరేందర్ రెడ్డి , మారుతి వెంకటరెడ్డి, యాదగిరిరెడ్డి ,ఇంద్రారెడ్డి ,సతీష్ ,శ్రావణ్ రెడ్డి, కోటిరెడ్డి, వెంకటాచారి ,అఫ్జల్, సైదులు, ,కర్ర శ్రీను , పులెంల ఏడుకొండలు,గడ్డ శ్యామ్ ,శర్మ, కృష్ణయ్య, జంగయ్య ,గోవర్ధన్ ,ఫంక్షనల్ చారి, మరియు మాజీ ఎంపీటీసీలు మాజీ జడ్పీటీసీలు మాజీ సర్పంచులు గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

## శ్రీ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి సందర్భంగా.. సత్యసాయి సేవా సమితి, షాద్‌నగర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

- విజయవంతమైన రక్తదాన శిబిరం





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 05:** షాద్‌నగర్ పరిగి రోడ్డులోని సత్యసాయి సేవా మందిరంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతవర్ష జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం రక్తదాన శిబిరం యువసత్త లక్ష్మణ్ కుమార్ సహకారంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్‌నగర్ ప్రముఖులు బండారి రమేష్ మరియు బెజుగం రమేష్ హాజరై దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు భక్తులు భక్తిశ్రద్ధలతో సత్యసాయి భజనాలు నిర్వహించగా అనంతరం రక్తదానం కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ రక్తదానం అనేది మనిషి చేయగలిగే అత్యంత మహత్తర దానం అని, రక్తం ఇచ్చిన ఒక్క చుక్క మరో మనిషి ప్రాణాన్ని కాపాడుతుందని తెలిపారు. సత్యసాయి బాబా బోధించిన సేవా భావనకు ఇది నిజమైన ఉదాహరణ అని అన్నారు.సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని, యువత రక్తదానంలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువ పాల్గొని చాలా మంది దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి రక్తదాన శిబిరం విజయవంతం చేశారు.కార్యక్రమంలో గంగిరెడ్డి, రామారావు, ఎం వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, యువసత్తా లక్ష్మణ్ ల, సేవాదళ్ సభ్యులు దామోదర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నాగేశ్వరరావు, గోపాల్, రాములు, విద్యాసాగర్, జగదీశ్వర్, అయ్యప్ప, నర్సింలు, మహిళా విభాగం వరలక్ష్మి, సాయి లీల, కవిత, శిరీష, జయమ్మ మరియు సత్యసాయి సేవా సమితి సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దొంతి కాంతమ్మ వారి పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులు

- అర్పించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మంత్రి సీతక్క







**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి మాతృమూర్తి దొంతి కాంతమ్మ గత రాత్రి అనారోగ్యంతో మరణించగా, నేడు వారి స్వగృహంలో వారి పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి,పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్,సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి, అప్పలరావు పేట్ మాజీ ఉపసర్పంచ్ ఉడుగుల అశోక్,కొమ్మారెడ్డి లక్ష్మారెడ్డి, చల్లా ప్రవీణ్ రెడ్డి,రెడ్లవాడ మాజీ ఉపసర్పంచ్ బర్ల వీరభద్రం, మధుసూదన్ తో పాటుగా తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క తదితరులు మృతదేహన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## డబుల్ ఇంజిన్ కాదు... డబుల్ దోపిడి సర్కార్

- 'ప్రమాదంలో ప్రజాస్వామ్యం



**తొలి అక్షరం మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 5:** డబుల్ ఇంజన్ కాదు కేంద్ర ప్రభుత్వం డబుల్ దోపిడి అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నపు సోమయ్య విమర్శించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో భూ పోరాట, గుడిసె వాసుల సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగంలో ప్రజాస్వామ్యం ఉంది, రాజ్యాంగాన్ని కాపాడుకుంటేనే ప్రజాస్వామ్యం మనగలుగుతుంది, ప్రజాస్వామ్యం ఉంటేనే ప్రశ్నించగలం అని అన్నారు. హెచ్1బి వీసాల పేరుతో మన ఉద్యోగులను, సుంకాల పేరుతో మన దేశ ప్రజలను ట్రంపు సర్కారు ఇబ్బందులకు గురిచేస్తుంటే ప్రధాని మోడీ మౌనం ఎందుకు దాల్చారని ప్రశ్నించారు.కేంద్రం నాణెం విడుదల, రాజ్యాంగానికి తీవ్ర అవమానం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పోస్టేజీ స్టాంపుతోపాటు వంద రూపాయల నాణేన్ని విడుదల చేశారని, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని కేరళ ముఖ్యమంత్రి పినరరు విజయమన్ కూడా తీవ్రంగా విమర్శించారు. ఈ చర్య మన రాజ్యాంగానికి జరిగిన తీవ్ర అవమానంగా ఆయన అభివర్ణించిన విషయం మనకు తెలిసినదే,స్వాతంత్ర్య పోరాటానికి దూరంగా ఉన్న సంస్థ (ఆర్ఎస్ఎస్)ను చట్టబద్ధం చేయడానికి విభజించు పాలించు అన్న వలసవాద బ్రిటీష్ భావజాలాన్ని ప్రోత్సహించడానికి కేంద్రం చేస్తున్న ప్రయత్నమని విమర్శించారు. సామాజిక మాధ్యమం జాతీయ గౌరవం అంటే మన నిజమైన స్వాతంత్ర్య సమరయోధుల జ్ఞాపకాలు, వారు ఊహించిన లౌకిక, ఏకీకృత భారతదేశం.అలాంటి జాతీయ గౌరవం పైన వారు (ఆర్ఎస్ఎస్, బిజెపి) చేస్తున్న ప్రత్యక్షంగా దాడి చేస్తున్నారని అని అన్నారు. గాంధీ జయంతి రోజు. భారతదేశానికి స్వాతంత్ర్య తెచ్చిపెట్టిన అలాంటి మహనీయుని జయంతి ముందు రోజున ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం వాటికి కేంద్రం మద్దతు ఇవ్వడం అంటే భవిష్యత్తులో భారతదేశ లౌకిక రాజకీయాలకు.. మితవాద పోరాట హిందూ జాతీయవాదం వల్ల ప్రమాదాలు సంభవిస్తాయని హెచ్చరించారు.మతోన్మాద హంతకులు.. ఏకరూప హిందూ దేశం అనే వారి దృక్పథాన్ని రుద్దడానికి గాంధీ విలువలు ఒక బలీయమైన సైద్ధాంతిక, రాజకీయ అవరోధంగా భావించారు. అందుకే ఆయన్ని కాల్చి చంపారు. భారతదేశాన్ని లౌకిక, సమ్మిళిత, బహుళత్వ దేశంగా భావించినందుకే గాంధీ అమరవీరుడయ్యాడు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కేంద్రం స్టాంప్ నాణేములను విడుదల చేసింది అలాంటి మహాత్మాగాంధీ జ్ఞాపకానికి కూడా ఆర్ఎస్ఎస్ భయపడుతుంది. గాంధీ హత్య కేసులో విచారణ ఎదుర్కొన్న ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త వినాయక్ దామోదర్ సావర్కర్‌ను భారత స్వాతంత్ర్యోద్యమ నిజమైన నాయకుడిగా.. గాంధీ స్థానంలోకి తీసుకురావాలని, బిజెపి కేంద్ర ప్రభుత్వం చరిత్రను తిరిగి రాయాలని చూస్తోందని విమర్శించారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చెయ్యాలని కోరారు. ఇండ్లులేని నీరు పేదలను గుర్తించి ఇంటి పట్టలతో పాటు ఇందిరామ్మా ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో సిపిఎం శాఖ కార్యదర్సులు గుడిసె వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 5:**రామన్నపేట పట్టణానికి చెందిన మీనుముల సందీప్ కుమారై–కుమారుడి నూతన పట్టువస్త్రాలంకరణ మహెూత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీపట్టణ అధ్యక్షులు మమ్మద్ జమీరుద్దీన్ నాయకులు జినుకల ప్రభాకర్ రామీని.రమేష్ జెల్ల .వెంకటేష్‌వనం చంద్రశేఖర్ ఎండి రెహాన్‌కొమ్ము శేఖర్ ఎండి అక్రమ్ పాల్గొన్నారు



# 34 ఏళ్ల జ్ఞాపకాల్లో పూర్వ విద్యార్థుల కలయిక

● మధురమైనది స్నేహబంధం.. మరపురానిది ఆ అనుబంధం.!





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 05:** స్నేహం కాలాన్ని మరిచిపోయే బంధం దాన్నే మరోసారి జీవం పోసిన అందమైన దృశ్యం సాక్షిగా నిలిచింది షాద్‌నగర్ పరిధిలోని సర్దార్ నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్ 1990–91 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం.34 సంవత్సరాల తరువాత మళ్లీ ఒకే చోట చేరిన పూర్వ విద్యార్థులు నవ్వులు, జ్ఞాపకాలు, కౌగిలింతలతో పాత రోజులను తలచుకుంటూ ఆనందంలో మునిగిపోయారు.ఈ ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన గురువులు అడివప్ప , లక్ష్మయ్య , యాదగిరి చారి , శంకరయ్య , నాగేందర్ మరియు సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఆరంభంలోనే ఈ లోకంలో లేని గురువులు, సహ విద్యార్థుల స్మారకార్థం రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులు అర్పించారు.తరువాత పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని, పాత తరగతి గదుల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.ఎవ్వరు ఏ స్థితిలో ఉన్నా, ఎవరు ఏ గమ్యం చేరినా,కలిమిలోనైనా, లేమిలోనైనా, మన బంధం చిరస్థాయిగా ఉండాలి అంటూ ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు.ఈ సందర్భంగా గురువులకు ప్రత్యేక సన్మానం చేశారు.ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు.గురువులు మాట్లాడుతూ...ఆ రోజుల్లో సదుపాయాలు పరిమితంగా ఉన్నా విద్యార్థుల కృషి, నిబద్ధతే వారిని నేడు ఉన్నత స్థానాలకు తీసుకెళ్లింది. మన శిష్యులు ఇంత ప్రేమతో తిరిగి మనల్ని గుర్తుంచుకోవడం గర్వకారణం. ఇదే గురుశిష్య బంధం అందం అని అన్నారు.విద్యార్థులు తమ స్కూల్ రోజుల్లోని మధుర సంఘటనలను పంచుకుంటూ, జీవితంలో సాధించిన విజయాల వెనుక ఆ గురువుల మార్గదర్శకత్వమే ప్రధానమని పలు అభిప్రాయాలను పంచుకున్నారు.సమ్మేళనంలో వినోద కార్యక్రమాలు, కవితలు, పాటలు, పాత ఫోటో ప్రదర్శన వంటి కార్యక్రమాలు కూడా జరిగి వాతావరణాన్ని ఉత్సాహపరితంగా మార్చాయి.అంతలో తరగతి గదుల్లో మొదలైన బంధం%ొ% జీవితాంతం నిలిచిపోయే జ్ఞాపకం అనే భావనతో పూర్వ విద్యార్థులు వచ్చే ఏడాది మరింత వైభవంగా సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.కాలం మారినా%ొ% మన బంధం మాత్రం మారలేదు.సర్దార్ నగర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంచి అనుభూతిని అందించింది. స్ఫూర్తిదాయకంగా నిలిచిందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# సీతారాంపురం ఎంపీటీసీ రేసులో బీఆర్ఎస్ నాయకుడు శ్రీశైలం యాదవ్ భార్య విజయ

**ఉమ్మడి గ్రామపంచాయతీలో బీసీ లేడీ రిజర్వేషన్ రావడంతో పోటీకి సిద్ధం**

**"పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డాం - ఆశీర్వదిస్తే విజయం ఖాయం"**

**రాజులకొత్తపల్లి, సీతారాంపురం టీఆర్ఎస్ మద్దతుదారులన్నీ ఏకగ్రీవంగా నిలుస్తారని నమ్మకం**



**తొలి అక్షరం/నెల్లికుదు అక్టోబర్ 5:** నెల్లికుదుర్ మండల రాజుల కొత్తపెల్లి సీతారాంపురం ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో రాజకీయ వేడి మొదలైంది. ప్రస్తుత బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు బొమ్మరపోయిన శ్రీశైలం యాదవ్ కుటుంబం నుంచి ఎంపీటీసీ ఉమ్మడి గ్రామపంచాయతీలో బీసీ లేడీ రిజర్వేషన్ ఖరారవడంతో తన భార్య విజయ ఎంపీటీసీ బరిలో దిగనున్నట్లు శ్రీశైలం యాదవ్ వెల్లడించారు."రాజులకొత్తపల్లి, సీతారాంపురం గ్రామాల ప్రజలందరూ మాకు ఆశీర్వదిస్తే మేము తప్పకుండా గెలుపు సాధిస్తాం. ఎమ్మెల్యే ఎన్నికల్లోనూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డాం. భవిష్యత్తులో కూడా బీఆర్ఎస్ బలోపేతానికి కట్టుబడి ఉంటాం" అని ఆయన తెలిపారు.

# కంసాన్ పల్లి దర్గాలో ఘనంగా గంధోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ నేతలు.**

**భారీగా తరలివచ్చిన మైనార్టీ సోదరులు, గ్రామస్తులు.**





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 05:** ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని కంసాన్ పల్లి గ్రామంలోని దర్గా వద్ద రెండు రోజులపాటు గంధోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహ్మద్ సలీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గందోత్సవ కార్యక్రమానికి ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కంసాన్ పల్లి గ్రామంలో ఐక్యమత్యానికి ప్రతీకగా నిలిచేవిధంగా గంధోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమని ఆయన కొని ఆడారు. అల్లా దయ షాద్ నగర్ ప్రజలందరి పై ఉండాలని, ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ఉత్సవంలో ముఖ్య ఘట్టమైన గంధ సమర్పణ కార్యక్రమానికి స్థానిక మైనార్టీ సోదరులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మత సామరస్యాన్ని చాటుతూ జరిగిన ఈ వేడుకలో భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేసి, మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఉత్సవానికి హాజరైన భక్తులకు దర్గా కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మైనార్టీ సోదరులు, గ్రామస్తులు, వివిధ పార్టీల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమిత్ర విజయంపై రంగారెడ్డి జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరీ డాక్టర్ రామచంద్రుడు సత్కారం

● అదనపు కలెక్టర్ ఆఫీసర్‌గా అనుమిత్ర నియామకం



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 05:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణానికి చెందిన న్యాయవాది అంజయ్య, జిహెచ్ఎం కుంటబడి భాగ్యమ్మ దంపతుల కుమార్తె అనుమిత్ర ఇటీవల జరిగిన గ్రూప్–1 పరీక్షల్లో ప్రతిభ కనబరుస్తూ అదనపు కలెక్టర్‌గా నియామకం పొందారు. చిన్ననాటి నుంచే కష్టపడే స్వభావం, పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగిన అనుమిత్రం తన కృషి ఫలంగా ఈ స్థాయికి చేరుకున్నారు.ఆమె విజయంతో తల్లిదండ్రులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు, సహచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనుమిత్ర లాంటి పట్టుదల గల యువతే సమాజానికి వెలుగు నింపగలరు అంటూ స్థానికులు ఆమెను అభినందించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎస్ జీ ఫ్ సెక్రటరీ డా.రామచంద్రుడు వారి కుటుంబ సభ్యులను అనుమిత్రను స్వయంగా కలుసుకుని మర్యాదపూర్వకంగా ఘన సత్కారం చేశారు.కృషి, క్రమశిక్షణ, నిబద్ధత ఉంటే సాధించలేని లక్ష్యం లేదు. అనుమిత్రం విజయగాథ ప్రతి యువతికి స్ఫూర్తి కావాలని ఆయన అన్నారు.అదే సమయంలో ఆయన మాట్లాడుతూ...గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన యువత ఇలా ఉన్నత పదవులను అందుకోవడం గర్వకారణం. సమాజంలో ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను విద్యాపథంలో ప్రోత్సహించాలి. అనుమిత్ర విజయం అందరికీ ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు.అనుమిత్రం మాట్లాడుతూ...నా విజయంలో తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల దిశానిర్దేశం, నిరంతర శ్రమ కీలకపాత్ర వహించాయి. ఈ ఉద్యోగాన్ని పారదర్శకంగా ప్రజల సేవకు వినియోగిస్తానని తెలిపింది.స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థలు, స్నేహితులు ఆమెను అభినందిస్తూ, షాద్‌నగర్ యువతలో స్ఫూర్తి నింపిన విజయం అని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పిడి అబ్దుల్,పిడి బాలయ్య , రమేష్ అడ్వకేట్ , నరేందర్ పి ఈ టి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలే తల్లిదండ్రులకు గొప్ప గౌరవం

● ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

● కామర్షియల్ టాక్స్ ఆఫీసర్ గా బి.ఉజ్వల ఎన్నిక

● అభినంధించి సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 05:** పిల్లల ఎదుగుదలే తల్లిదండ్రులకు సమాజంలో గొప్ప గౌరవమని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని తిరుమల కాలనిలో ఉన్న ఆర్ఎంపీ లక్ష్మదేవి పద్మనాభం దంపతుల కుమార్తె బి.ఉజ్వల ఇటీవలి కాలంలో విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో కామర్షియల్ టాక్స్ ఆఫీసర్ ఎన్నికైన సందర్భంగా బి.ఉజ్వలను మరియు వారి తల్లిదండ్రులను వారి నివాసంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి చదివి సమాజంలో వారి తల్లిదండ్రులకు గుర్తింపు తెచ్చిన ఉజ్వలను అభినందిస్తూ రానున్న రోజుల్లో ఉద్యోగ రంగంలో మరింత ఎత్తుకు ఎదగాలని వారికి అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్ జూపల్లి కౌసల్య శంకర్,పిల్లి శారదాశేఖర్ మరియు నాయకులు దినేష్ సాగర్ రాఘవేందర్,హరి క్రిష్ణ,రమేష్ గౌడ్, నర్సిమా గౌడ్ తదితరులు సన్మానించారు.

# కాలనీలో సమస్యలను పరిష్కరిస్తాం

**కాంటెస్ట్ కౌన్సిలర్ కొప్పునూరు ప్రవీణ్ కుమార్.**

**హైటెక్ కాలనీని సందర్శించి, కాలనీ వాసుల సమస్యలు తెలుసుకున్న ప్రవీణ్**




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 05:** షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో ఉన్న హైటెక్ కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీ వాసులంతా కలిసి శుక్రవారం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న వార్డు ఇంచార్జ్, కాంటెస్ట్ కౌన్సిలర్ కొప్పునూరు ప్రవీణ్ కుమార్ శనివారం సాయంత్రం హైటెక్ కాలనీ ని సందర్శించి కాలనీ యొక్క సమస్యలను తెలుసుకొన్నారు. అనంతరం మాట్లాడుతూ... కాలనీలో ఉన్న ప్రధానమైన సమస్యల పై కాలనీ వాసులు అందరితో చర్చించామని వారి సమస్యలను త్వరలోనే తీరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రధానమైన సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ స్తంబాలు వంటి సమస్యలను త్వరలోనే పరిష్కారిస్తామని ఆయన కాలనీవాసులకు తెలియజేశారు. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవ తో ఏడవ వార్డు అభివృద్ధి కోసం ఇప్పటికే ఐదు కోట్ల వరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, వార్డు అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించే దిశగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. కాలనీవాసుల కష్టాల త్వరలోనే తీరుస్తామని ఆయన కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దాక్షాయిని ఫుడ్ ప్రొడక్ట్స్ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్స్ నూతన కార్యవర్గానికి సన్మానం




**తొలి అక్షరం/మిర్యాలగూడ/ అక్టోబర్ 5:** రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి మండలంలోని దాక్షాయిని ఫుడ్ ప్రోడక్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్ణాటక రమేష్ హాజరయ్యారు. నూతనంగా ఎంపికైన వారిని పూలమాలులతో శాలువులతో సన్మానించి అభినందించారు . ఈ కార్యక్రమంలో నూతన అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కార్యదర్శులు భోగవల్లి వెంకటరమణ, చౌదరి, ఉపాధ్యక్షులు గోళ్ల రామ శేఖర్, కోశాధికారి గందె రాము, కార్యదర్శి పోలిశెట్టి ధనుంజయ, వీరితోపాటు మరికొందరు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాక్షాయిని ఫుడ్ ప్రోడక్ట్ యాజమాన్యం జె వి రమణ, చలమారెడ్డి, తిరుపతిరావు ,గోపి, సురేందర్, రవి ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 5:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో లిబలికే లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది.లక్ష్మమ్మ కి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి తరపున 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసిన టిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు ఎడ్ల నరేందర్ రెడ్డి అలాగే ఇడం స్వరూప స్మారక సేవా సంస్థ తరపున 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన లిఈడెం శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పున్న వెంకటేశం, పిట్ట మహేందర్ రెడ్డి మరియు తలారి నరసింహ, బలికే నరసింహ, మంగ శ్రీశైలం, బలికే లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మ తల్లి రెండవ వార్షికోత్సవంలో పాల్గొన్న దైద రవీందర్





**తొలి అక్షరం/నకిరేకల్ అక్టోబర్ 5:** నకిరేకల్ మండలం తాటికల్లులి గ్రామంలో ముదిరాజ్ ఆరాధ్య దేవత అయిన లి పెద్దమ్మతల్లిలి గుడి 2వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు పాల్గొని లి ముదిరాజ్ కుటుంబ సభ్యులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారు నిర్వహించిన బోనాల కార్యక్రమంలో పాల్గొని లి పెద్దమ్మతల్లినిలి దర్శించుకున్నదైద రవీందర్రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బంటు రవి ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, అంజిముదిరాజ్, రామలింగయ్య ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, యాదయ్య ముదిరాజ్, బోస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 05:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహేష్ కుమార్ గౌడ్ ని ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గౌరవపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వివిధ సామాజిక అంశాల మీద ఇరువురు చర్చించుకోవడం జరిగింది.గత కొంతకాలంగా తెలంగాణలో చేయూత పెన్షన్లు పెంచి పెన్షన్ దారులకు న్యాయం చేయాలని మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తున్నారు. ఈ విషయాన్ని గతంలోనే పిసిసి అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాం

**ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు రామన్నపేట నోముల శంకర్**

**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 5:** రామన్నపేట మండల వ్యాప్తంగా రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఉద్యమకారుల ఫోరం తరపున ప్రతి గ్రామంలోసర్పంచ్ ఎంపీటీసీ అభ్యర్థులను బరిలో ఉంచి పోటీ చేస్తామని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్ పత్రికా ప్రకటనలు తెలిపినారు



## డీఎస్పీ ప్రవీణ్ కుమార్కు పౌర సన్మానం



**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 05:** గ్రూప్-1లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి డీఎస్పీగా ఉద్యోగం పొందిన దైనంపల్లి ప్రవీణ్ కుమార్కు ములుగు మండలం పెగడపల్లిలో ఆదివారం పౌర సన్మానం జరిగింది. మాజీ ఉప సర్పంచ్ చింత మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ప్రవీణు పూలమాల, శాలువాతో సత్కరించారు. చిన్నతనం నుంచి కష్టాలను ఎదుర్కొన్నానని, నాయనమ్మ ప్రోత్సాహంతో చదువుకున్నానన్నారు. చిత్తశుద్ధితో ప్రయత్నిస్తే విజయం సాధించవచ్చని ప్రవీణ్ తెలిపారు.

## ఎమ్మెల్యే మురళి నాయక్ జన్మదిన వేడుకకు ఆహ్వానం

**నెల్లికుదురు మండలంలో ఏర్పాట్లు పూర్తి**

**కాంగ్రెస్ శ్రేణులంతా హాజరుకావాలని పిలుపు**

**నెల్లికుదురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెన్నం క్రాంతి కుమార్ రెడ్డి**



**తొలి అక్షరం/నెల్లికుదురు, అక్టోబర్ 5:** మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ జన్మదిన వేడుకను ఈరోజు ఉదయం 11:00 గంటలకు నెల్లికుదురు మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు ప్రకటించాయి. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెన్నం క్రాంతి కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ "ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండే మురళి నాయక్ గారి సేవలు మరువలేనివి. ఆయన పుట్టినరోజును ఘనంగా జరుపుకోవడం మన కార్యకర్తల సదవకాశం. అందుకే కాంగ్రెస్ కార్యకర్తలు, మండల మరియు జిల్లా నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఎల్ నాయకులు అందరూ తప్పకుండా హాజరుకావాలి" అని పిలుపునిచ్చారు. వేడుకను విజయవంతం చేయాలంటూ కాంగ్రెస్ నాయకులు శ్రేణులన్నింటినీ సమన్వయంతో ముందుకు రావాలని అభ్యర్థించారు.

## దంతాలపల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశం



**తొలి అక్షరం/దంతాలపల్లి అక్టోబర్05:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ సత్తా చాటాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు దంతాలపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ తరపున నిలబెట్టిన అభ్యర్థులు గెలుపు కోసం అందరూ ఐకమత్యంగా గెలిపించుకోవాలి అన్నారు ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో స్థానాలు కైవాసం చేసుకుని పార్టీకి పున : వైభవం తీసుకొని రావాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు నూకల వెంకటేశ్వర్ రెడ్డి ఓలాద్రి మల్లారెడ్డి నూకల గౌతంరెడ్డి ధర్మవరపు వేణు నాగిరెడ్డి వెంకటరెడ్డి వీరబోయిన కిషోర్ రాము గౌడ్‌లు పాల్గొన్నారు



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు తథ్యం

- షేక్ పేట ఎన్నికల ఇంచార్జి అందేమోహన్
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తానని హామీ
- షేక్ పేట ఎన్నికల ఇన్చార్జిగా నియమించినందుకు ధన్యవాదాలు




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 05:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో కాంగ్రెస్ గెలవడం ఖాయమని షేక్ పేట ఉప ఎన్నికల ఇంచార్జి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమోహన్ ఉద్ఘాటించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా షేక్ పేట కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జిగా అధిష్టానం నియమించినందుకు అందే మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. తన భుజస్కాంతాలపై పెట్టిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చుతానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ.. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎన్నికల మాదిరిగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ అధికార కాంగ్రెస్‌ని గెలిపించాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల మాదిరిగా తమ ప్రభుత్వం పని చేస్తోందని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో 60 వేలకు పైగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని గుర్తుచేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని స్పష్టం చేశారు. కొంత మంది పిల్లలను తీసుకొచ్చి సానుభూతితో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓట్లు అడగాలని చూస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి మాత్రమే ప్రజలు పట్టం కడతారని ఉద్ఘాటించారు. జూబ్లీహిల్స్‌ని అభివృద్ధి చేసే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్నారని నొక్కిచెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఇక్కడ కూడా డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని షేక్ పేట ఉప ఎన్నికల ఇంచార్జి అందేమోహన్ పేర్కొన్నారు. షేక్ పేట ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి పార్టీ గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మరోసారి ఇచ్చారు.

# బీసీలకు చట్టబద్ధంగా 42% రిజర్వేషన్ కల్పించాలి

- పార్టీ పరంగా రిజర్వేషన్లు కల్పించడం అంటే బీసీలను మోసం చేసినట్లే
- సీఎం కుర్చీ కాపాడుకునేందుకే బీసీ నినాదం
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేసిన మాజీ సర్పంచ్ సుమితా చందు నాయక్



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 05:** బీసీల ఓటు బ్యాంకును దృష్టిలో పెట్టుకొని చట్టబద్ధంగా 42% శాతం రిజర్వేషన్లు కల్పించడం మంచి పరిణయమే. కానీ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం మరోసారి బీసీలను మోసం చేసినట్లే అవుతుందని ఉప్పరిగడ్డ మాజీ సర్పంచ్ సుమిత చందు నాయక్ ఉన్నారు. రాజ్యాంగబద్ధంగా బీసీల ఓటు బ్యాంకును దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, మాయ మాటలు చెప్పి బీసీలను మరో మారు మోసం చేస్తే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయలేకపోవడం కనిపిస్తుందని అన్నారు. ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణపై రెండుసార్లు రిజర్వేషన్లను మార్చడం నాయకుల జీవితాలతో చెలగాటం ఆడటమేనని అన్నారు. బీసీలకు ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికల్లోకి వెళ్తామనడం ఎంతవరకు న్యాయం

# ఎన్నికలు ఒక అవకాశం... జీవితం కాదు!"

- యువత ముందుకు రావాలి కానీ అప్పుల బారిన పడొద్దని
- భావోద్వేగ పిలుపు - మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్
- "ఓడిపోయిన తర్వాత మన ఇంటి గుమ్మం కూడా ఎవరూ తొక్కరు
- చివరికి మనతో నిలిచేది కుటుంబమే"



**తొలి అక్షరం/నెల్లికుదురు అక్టోబర్ 5:** నెల్లికుదురు మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ తొలి అక్షరం రిపోర్టర్‌తో మాట్లాడ్తూ రాజకీయాల్లో అడుగుపెట్టాలనుకునే యువతకు ఒక బలమైన సందేశం ఇచ్చారు. "ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో పోటీలో దిగడం గొప్ప విషయం. నాయకత్వం చూపించాలనే తపన అభినందనీయం. కానీ ఆ ఉత్సాహంలో అప్పులు చేసి భవిష్యత్తు తాకట్టు పెట్టకండి," అని స్పష్టంగా హెచ్చరించారు. "గెలిచినా గెలవకపోయినా ప్రజలు రెండు రోజులు మాత్రమే పొగడ్తలు మాట్లాడతారు. కానీ ఓడిపోతే మన ఇంటి గుమ్మం కూడా అందరికీ కనిపించదు. అప్పుల భారాన్ని మోసేది మనమే. కన్నీళ్లు తుడిచేది మన కుటుంబమే. వారి ఆనందం కోసం రాజకీయాల్లోకి రావాలి గాని వారి కన్నీళ్లకు కారకులు అవ్వకండి," అంటూ ఆయన హృదయాన్ని తాకేలా మాట్లాడారు. "సేవాభావం ఉంటే ప్రజలే మిమ్మల్ని గెలిపిస్తారు%ా% డబ్బు వెదజల్లితే ఓటమితోపాటు అవమానమూ మిగులుతుంది" అని వెంకటేష్ యువతకు పిలుపునిచ్చారు.

# ఐకమత్యమే మహా బలం... కలిసికట్టుగా పనిచేస్తే విజయం తధ్యం...

**బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు స్థానిక ఎన్నికలే పునాదులు...**

**టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి**



**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 05:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి గారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఆదివారం మల్లంపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనువాస్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి గారు హాజరై స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో ప్రజలను నట్టేట ముంచింది ఈ కాంగ్రెస్. అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, మహిళలను, నిరుద్యోగులను, సబ్బండ వర్గాలను మోసం చేసింది. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐకమత్యంగా పని చేసి ఏకాభిప్రాయంతో అభర్థులను ఎన్నుకోవాలని అన్నారు. ప్రజలకు రేవంత్ చేస్తున్న మోసలను అమలుగాని హామీలను ఇచ్చి మోసగించిన విధానాన్ని అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. అధికారం సాధించాలని గ్రామాల్లో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ అభ్యర్థులను భయపెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారి బెదిరింపులకు భయపడొద్దని అండగా ఉంటానని ఎంతకైనా వెనుకాడబోమని పార్టీ శ్రేణులు ధైర్యంగా ముందడుగు వేయాలని ప్రజలు అన్నీ గమనిస్తున్నారు ప్రజలు కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని రాబోయే రోజుల్లో కెసిఆర్ పాలన రావాలంటే స్థానిక ఎన్నికలే అందుకు పునాదులు వేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని ఎన్నికలు ఏవైనా బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బాకీ పడ్డ గ్యారంటీ కార్డులను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామాన కార్డులను పంపిణీ చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, కోరిక విజయ్ రామ్ నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, భూక్య జంపన్న, ఊర విష్ణువర్ధన్ రెడ్డి, జన్నారపు శ్రీనివాస్, మాచర్ల ప్రభాకర్, గుగులోత్ రాములు, టౌన్ ప్రెసిడెంట్, శ్రీధర సంతోష్, దొంతిరాల రవీందర్, మహమ్మద్ అంకుస్, నక్క కుమార స్వామి, గుగులోత్ అనిల్, మండల యూత్ అధ్యక్షులుతదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి





**మోదీ పథకాలను ప్రజలకు చేరవేయండి**

**బూత్ స్థాయి నుండి విజయయాత్ర ప్రారంభించాలి**

**జిల్లాలో అన్ని స్థానాల నుంచి బిజెపి పోటీ చేస్తుంది**

**బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు**

**తొలి అక్షరం/ఖమ్మం, అక్టోబర్ 5 :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ తన బలాన్ని నిరూపించి, ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగరేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా కార్యాలయంలో మండల, జిల్లా నాయకులకు నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలన్నారు. గ్రామాల అభివృద్ధి కేంద్ర నిధులతోనే సాధ్యమవుతోందన్నారు. ఆ నిధుల విలువను ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. గ్రామీణ ప్రజలకు అందిస్తున్న పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వార్డు సభ్యుల నుండి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ ఆధిపత్యం సాధించాలన్నారు. కార్యకర్తలే పార్టీకి బలమని, వారి శ్రమతోనే విజయం సాధ్యమని తెలియజేశారు. పార్టీ బలోపేతానికి బూత్ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో బూత్ వారీగా కార్యకర్తలను సమన్వయం చేసుకోవాలన్నారు. స్థానిక నాయకులే ప్రజల విశ్వాసానికి ప్రతీక కావాలన్నారు. పార్టీ అభ్యర్థుల గెలుపు ద్వారానే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ విధానాలను ప్రజలకు చేరవేయడం సులభతరమవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే హామీలన్నీ విఫలమై ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఇక ప్రజలు మార్పు కోరుతున్నారన్నారు. రాబోయేది బీజేపీ ప్రభుత్వం కావాలని ప్రతి కార్యకర్త హృదయపూర్వకంగా నమ్ముతూ శ్రమించాలని పిలుపునిచ్చారు. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన, హర ఘర్ జల్, స్వచ్ఛ భారత్ మిషన్, పీఎం కిసాన్ వంటి పథకాలు గ్రామీణ భారతాన్ని మారుస్తున్నాయన్నారు. ఈ పథకాల ప్రభావం ఖమ్మం జిల్లాలో కూడా స్పష్టంగా కనిపిస్తోందని, ఈ విజయాలను ప్రజలకు వివరించాలని అన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు బీజేపీ పోటీ చేయనుందని ఆయన ప్రకటించారు. గ్రామాల నుంచి ప్రజాభిప్రాయం బీజేపీ వైపు మొగ్గుచూపుతోందని నమ్మకం వ్యక్తం చేశారు. ఇవి రమేష్ కన్వీనర్ గా నిర్వహించిన ఈ సమావేశంలో బీజేపీ నేతలు గంట్యాల విద్యాసాగర్, వక్కలంక సుబ్రహ్మణ్యం, సన్నే ఉదయ ప్రతాప్, మందడపు సుబ్బారావు, నున్నా రవికుమార్, పుల్లారావు యాదవ్, డాక్టర్ శీలం పాపారావు, నంబూరి రామలింగేశ్వరరావు, వీరెల్లి రాజేష్, వేల్పుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య కళాశాల షాద్‌నగర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 05:** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఈరోజు ఏర్పాటు అయిన సమావేశమైన కార్యక్రమం 2007 - 2009 ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల సమ్మేళన కలయిక కార్యక్రమము చైతన్య జూనియర్ కళాశాల అధ్యాపక అధ్యాపక బృందం ఈ కార్యక్రమము జరుపుకోవడం జరిగింది.ముఖ్య అతిథులుగా శ్రీ చైతన్య కాలేజ్ డైరెక్టర్ కరుణాకర్ మరియు ప్రస్తుత మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెంబర్ మరియు ఇతర తోటి అధ్యాపక బృందం వర్ధన్ రెడ్డి అంజలి భవాని మేడం ఎకనామిక్స్ కృష్ణమోహన్ తెలుగు మ్యాథమెటిక్స్ బీం సార్ శ్రీధర్ గౌడ్ తెలుగు మరియు సాంస్కృత ఉపాధ్యాయులు పి మల్లేష్ గౌడ్ మరియు పూర్వ విద్యార్థులంతా సామూహికంగా చేరుకొని ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడము చాలా ఆనందకర విషయముగా చెప్పుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కళాశాల అధ్యాపకులు చాలా ఆనందాన్ని వ్యక్తపరిచారు ఈరోజు ముందు ఉన్న గురువులనే గుర్తించని విద్యార్థి వ్యవస్థగా మారిన రోజుల్లో 2007 2009 సుమారు 16 సంవత్సరాల తరువాత గురువులని మీరు గుర్తించి మమ్మల్ని కలుసుకోవాలని మీ తాపత్రయాన్ని మీ ఆనందాన్ని మీ సంతోషాన్ని మేము చూసి ఆనంద పరవశంలో మునిగిపోయామని అధ్యాపకులు మరియు శ్రీ చైతన్య కాలేజ్ డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి సార్ గారు ఆయన మాటల్లో ఆయన ఆనందాన్ని వ్యక్తపరిచారు ప్రతి ఒక్క విద్యార్థి సామూహికంగా ప్రతి ఐదు సామూహికంగా సంవత్సరాలకు ఒకసారి గానీ వీలైతే కనీసం ఒక 2-3 ఇయర్స్ కు సరైన ఇలా ఏర్పాటు చేసుకొని విద్యార్థిని విద్యార్థులు అందరూ సామూహికంగా కలుసుకొని ఇప్పుడున్న బిజీ లైఫ్ లో ఒకరిని ఒకరు కలుసుకొని ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవడం వల్ల ఒకరి బాధలు ఒకరు ఒకరు ఆనందాలు సుఖ సంతోషాలు తెలుసుకొని ఎవరెవరు ఏ రంగంలో రాణిస్తున్నారు ఒకరి రంగం ఇంకొకరికి ఇంకొక రంగం ఇంకొకరికి ఎలా ఉపయోగపడతుందో చాలా సులువుగా తెలుసుకొని ఒకరికోరు సహాయపడే స్థితి ఈ కార్యక్రమం ద్వారా ఉపయోగపడుతుందని కరుణాకర్ సార్ చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమానికి పిలిచిన ఎంబడే ఉపాధ్యాయులు హాజరు కావడం చాలా ఆనందాన్ని విద్యార్థులు విద్యార్థినిలు తమ తమ భావజాలను వ్యక్తపరిచారు ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించడానికి తోడ్పడు అయిన కొంతమంది విద్యార్థులు బంటారం మహేష్ గౌడ్ పవర్ రెడీమిస్ కాంగ్రెస్ షాద్ నగర్ మరియు జీ ప్రవీణ్ దేవేందర్ రెడ్డి గౌరీ శంకర్ శ్రీ ఆంజనేయ స్టీల్ షాప్ రామకృష్ణారెడ్డి రమేష్ చేగూర్ శ్రీశైలం బాలానగర్ రామ్మోహన్ రెడ్డి బూర్గుల సతీష్ కుమార్ రమేష్ శెట్టి మరియు అందరూ మిత్రులు ఏకతాటిగా ఒక దగ్గరికి చేరుకొని ఈ కార్యక్రమాన్ని ఘనవిజయంగా నెరవేర్చినారు ఇన్ని రోజుల తర్వాత ఒక 16 సంవత్సరాల తర్వాత కూడా ఒక తాటికి చేరుకోవడం అన్నది ఇది మామూలు విషయము కాదు 16 సంవత్సరాల అంటే ఒకరి గురించి ఒకరు ఒకరి పేరు మర్చిపోయి స్థితిలో ఉన్న కూడాను అందరూ ఒక చోటుకు చేరుకొని 100 సంఖ్యలో విద్యార్థులు ఒక దగ్గర దాడిగా చేరుకొని పూర్వ విద్యార్థులను పిలుచుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ఆనందంగా సంతోషంగా ఒకరి గురించి ఒకరు ఒకరి కష్టాలు ఒకరు ఒకరి వ్యాపారుల గురించి ఉద్యోగాల గురించి ఒకరు ఒకరు మాట్లాడుకొని ఎంతో ఆనందంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది. ఇలాంటి సన్నివేశాన్ని ఏర్పాటు చేసినందుకు శ్రీ చైతన్య కాలేజ్ అధ్యాపకులు బృందము అధ్యాపకులు మరియు డైరెక్టర్ కరుణాకర్ సార్ గారు చాలా ఆనందాన్ని వ్యక్త చేశారు ప్రతి ఒక్క ఇంటర్మీడియట్ గ్రూపు బ్యాచ్ ఇలాంటి కార్యక్రమాలు నెరవేర్చుకుంటే ఇలాంటి కార్యక్రమాలు జరుపుకుంటే ఒకరు గురించి ఒకరు ఒకరు అధ్యాపకులు ఒకరి ఒకరి ఉద్యోగాల గురించి గానీ ఒక రంగారావు గురించి గానీ వ్యాపారాల గురించి గానీ ఒకరు చర్చించుకుని ఒకరికోరు చేదోడు వాదోడుగా తమ తమ రంగాలలో హెల్ప్ చేసుకునే ఛాయిస్ ఉంటది ఒక సోషల్ కమ్యూనిటీ పెంచుకోవడంలో ఇది ఒక మంచి ప్లాట్ఫామ్ గా గుర్తించవచ్చు ఎందుకంటే విద్యా వ్యవస్థలో ఉన్నప్పుడు ఆ సమయంలో మనం విద్య మీద తప్ప ఇంకా వేరే ఇతర అంటే ఉద్యోగం గానీ వ్యాపార మీద గాని మనీ సంపాదించడం పైన గాని ఆసక్తి ఉండని రోజుల్లో మనం ఆ రోజుల్లో చదువుపై ఉంటాము తదనంతరం చదువు తర్వాత ఉద్యోగం అని వ్యాపారం అని ఎన్నో రంగాలకు ఎవరికి అనుకూలత ఉన్న రంగంలోకి వాళ్ళు చేరుకున్న తర్వాత వాళ్ళ వృత్తి వ్యాపార వృత్తి కానీ ఉద్యోగ వృత్తి కానీ డెవలప్ చేసుకోవడంలో ఈ సామూహిక కలియుగ ఎంతో ఉపయోగపడుతుంది ఒకరికొరమూ సహకారం చేసుకోవడం కూడా ఇది మంచి శుభ పరిణామ సామూహిక గలిగా కాబట్టి ప్రతి ఒక్క బ్యాచ్ కూడా ఈ శ్రీ చైతన్య కాలేజ్ అనే సంస్థ ఒక మహా సముద్రం లాంటిది కాబట్టి ఇలాంటి కార్యక్రమాలు జరుపుకుంటే ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినులు మంచి అనుభూతి సత్ఫలితాలు పొందుతారు ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన మా విద్యార్థులకు విద్యార్థిలకు నా హృదయపూర్వక నమస్సుమాంజలీఅధ్యాపకులలు తెలియజేస్తున్నాను ఇట్లు పూర్వ విద్యార్థి సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేసిన విద్యార్థినిలు మరియు శ్రీ చైతన్య కాలేజ్ అధ్యాపకుల బృందం మరియు కాలేజ్ డైరెక్టర్ కరుణాకర్ తదితరులు పాలొగొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలి





**తొలి అక్షరం/చిట్యాల, అక్టోబర్, 5:** చిట్యాల మండలం చల్లగరిగ, జూకల్ గ్రామంలో గడప గడపకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు లను ఇస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను మనకు రావాల్సిన బాకీ గురించి గట్టిగా అడగాలని,ప్రజల కోసం ప్రధాన ప్రతిపక్ష హోదాలో ప్రజల తరుపున పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ మాజీ జెడ్పిటిసి గొర్రెసాగర్. వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్ గౌడ్ కేటీఆర్ సేన మండలాధ్యక్షులు మురాహరితిరుపతి మండల యూత్ ప్రెసిడెంట్ తవటం నవీన్ మాజీపిఎసిఎస్ చైర్మన్ కర్రెఅశోక్ రెడ్డి సీనియర్ నాయకులు మహ్మద్ రబ్బాని నోములనాగరాజు గ్రామ శాఖ అధ్యక్షులు దావు తిరుపతిరెడ్డి దామేరరాజు పుట్టపాక మహేందర్ జంబల తిరుపతి కొడారి రవి మహేందర్ రెడ్డి ఆనంద రెడ్డి తిరుపతి రవీందర్ కర్రీ సతీష్ రెడ్డి సిరిపెల్లిసారయ్య బాబా రాజు జంగ లక్ష్మణ్ నీలి శ్రీనివాస్ రెడ్డి మేదర్ స్వామి వెంకన్న మధు రాజయ్య సారయ్య మొగిలి సురేష్ అరవింద్ సూర్య ప్రకాశ్ నగేష్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు బి ఆర్ఎస్ కుటుంబ సభ్యులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తొలి అక్షరం ఎఫెక్ట్!










తొలి అక్షరం

మా అక్షరమే మీ ఆయుధంగా

E-PAPER www.tholiaksharam.com

తెలుగు దినపత్రిక

డేంజర్ జోన్‌గా మారిన రామన్నపేట నీర్నంల రోడ్డు మార్గం

**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 4:** రామన్నపేట మండలం నుంచి లక్ష్మాపురం గ్రామం వెళ్లే మధ్య మార్గంలో అనేక మూలమలుపులు ఉండడం ద్వారా ప్రతి చోట ఏదో ఒక యాక్సిడెంట్ కు గురియావి ప్రయాణికులు ఇబ్బందులకు గురి అవుతున్నారు ప్రధానంగా రామన్నపేట నీర్నంల మార్గ మధ్యలో బొత్తల బావి వద్ద ఇప్పటికి సుమారుగా 20 కి పైన యాక్సిడెంట్లు అయినవి గతంలో ఒకరిద్దరి ప్రాణాలు కూడా ఇదే ప్రదేశంలో పోవడం జరిగింది ఎంతోమంది కాళ్లు చేతులు ఇరగడం ద్వారా ఆర్థికంగా ఇబ్బందులకు గురి అయినారు ప్రాణాపాయ స్థితికి గురి అయినారు ఇట్టి అంశాన్ని రామన్నపేట ప్రస్తుతం ఉన్న ఎంపీడీవో ఏ. రాములు దృష్టికి గ్రామ ప్రత్యేక అధికారి మండల ఎంపీ ఓ రాహుఫ్ దృష్టికి గ్రామపంచాయతీ సెక్రటరీ దృష్టికి ఏపిఓ వెంకన్న దృష్టికి తీసుకువెళ్లిన అక్కడ ఉన్న చెట్లను తొలగించడంలో వీరు విఫలమయ్యారని గ్రామ ప్రజలు యాక్సిడెంట్ అయిన ఫిర్యాదుదారులు తల్లిదండ్రులు చర్చించుకోవడం కోస మెరుపు ఏది ఏమైనా గ్రామానికి ప్రత్యేక అధికారి ఉంటే ఎంత లేకుంటే ఎంత ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు అని వివిధ గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు.**బాధితుల వివరాలు:** వడ్ల యాదగిరి మరణం ప్రమాదానికి గురి ఐఆర్థికంగా శారీరకంగా నష్టపోయిన వారుగంగుల గోవిందుదాసరి నరసింహాపి బూసి యాదయ్యచిప్పలపల్లి జితేందర్‌నేమానంది అనిల్ఇంకా ఇతర గ్రామాల వాళ్లు 20కి పైగా ఉన్నారుప్రతి ఒక్కరు సుమారుగా 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఆర్థికంగా నష్టపోయినారుమానసికంగా తీవ్రస్థాయిలో కాళ్లు చేతులు బొక్కలు విరిగి ఆర్థికంగా నష్టపోయినారుఇక్కడ ఉన్న చెట్లను తొలగించాలని అధికారులను ఎన్నోసార్లు మొరపెట్టుకున్న వారు పట్టించుకోకపోవడం వలన ఇలాంటి నష్టం జరుగుతుంది అని తెలపడం జరిగింది**ఏపీఓ వెంకన్న వివరణ:**ప్రభుత్వం నుంచి బడ్జెట్ రాగానే అక్కడ ఉన్న చెట్లను ఉపాధి హామీ ద్వారా తొలగిస్తాం

www.tholiaksharam.com
05 Oct 2025 - Page 6



**● హనుమాన్ యూత్ సేవలు అభినందనీయం ● సొంత ఖర్చులతో రోడ్డుకు ఇరువైపులా చెత్తను తొలగించిన యూత్ సభ్యులు ● మనస్ఫూర్తిగా వారికి ధన్యవాదాలు చెప్పిన ప్రయాణికులు**

**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 5:**రామన్నపేట నుండి నీర్నంల రోడ్డు మార్గం ఇరువైపుల చెట్లు ఉండడం ద్వారా డేంజర్ జోన్ ల ఇప్పటికి సుమారుగా 20 మందికి పైగా గాయాలు కావడం వారు ఆర్థికంగా లక్షల రూపాయలు నష్టపోవడం ఇదే ప్రదేశంలో వడ్ల యాదగిరి మరణం చెందడం ప్రతినిత్యం ఈ చెట్ల ద్వారా వారంలో రెండుసార్లు వాహనదారులు ఎన్ని జాగ్రత్తలు పడిన ఈ ప్రదేశంలో భయంకరమైన మూల చెట్లు ఉండడం ద్వారా ఆక్సిడెంట్లకు గురి కావడం జరుగుతున్నది గత రెండు రోజుల క్రితం హనుమాన్ యూత్ సభ్యులు యాక్సిడెంట్ కు గుర్రై చాలా ఇబ్బందులకు గురి అయినారు తోటి సభ్యులకు గ్రామ ప్రజలకు వివిధ గ్రామాల ప్రజలకు ఈ విధంగా జరగడం చూసి చలించిపోయి హనుమాన్ యూత్ సభ్యులు తమ సొంత ఖర్చులతో గ్రామం నుంచి రామన్నపేట శివారు వరకు రోడ్డుకు ఇరువైపులా చెత్తను తొలగించడం జరిగినది సుమారు 8000 రూపాయలు ఖర్చు యూత్ సభ్యులు ఏర్పాటు చేసుకోవడం చాలా గొప్ప విషయమని గ్రామస్తులు ప్రయాణికులు వారిని మనస్ఫూర్తిగా అభినందించినారు మంచి మనసు ఉన్న యూత్ సభ్యులు రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలని గ్రామ ప్రజలు వారిని అభినందించారుకొసమెరుపు ఏమనగా.రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించవలసింది నీర్నంల గ్రామానికి చెందిన ప్రత్యేక అధికారి ఎండి రాహుఫ్‌పంచాయతీ కార్యదర్శి మాత్రమే గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి పాలన వచ్చిన రోజు నుంచి ప్రభుత్వం మీద వేరు బడ్జెట్ రావడం లేదు అని అపనింద వేస్తున్నారు తప్ప ప్రభుత్వం రిలీజ్ చేసిన ఎంతో కొంత పండును ఇలాంటి మంచి కార్యక్రమాలకు ఉపయోగించకుండా ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించకుండా కనీసం గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా దసరా పండుగ సందర్భంగా లైట్లు వేయకపోవడం గ్రామస్తులు ఎవరైనా ఇట్టి విషయాన్ని వారి దృష్టికి తీసుకువెళ్తే ప్రభుత్వం అప్పుల్లో ఉంది బడ్జెట్ రిలీజ్ చేయడం లేదు మేము మా జేబుల్లోకి వెళ్లి పెట్టుకోవాల్నా అని ప్రభుత్వం పైన నింద మోపడం వీరికి వెన్నతో విద్య పెట్టిన లాంటిదిగా మారిందిగతంలో ఉన్న రామన్నపేట ఎంపీడీవో యాకూబ్ నాయక్ కూడా వీరి పైన ఫిర్యాదులు చేసినప్రభుత్వం బడ్జెట్ రిలీజ్ చేయడం లేదు అనిడబ్బా కొట్టినారే తప్ప ఆయన ఉన్న కాలంలో గ్రామానికి ఎలాంటి నిధులు తీసుకురావడంలో విఫలం అయినారు ప్రస్తుతం ఉన్న రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు దృష్టికి గ్రామస్తులు సుమారు వందలసార్లు ఇట్టి అంశాన్ని వారి దృష్టికి తీసుకువస్తే యధారాజా తథా ప్రజా వారి తీరు ఉండడంచాలా గొప్ప విషయంఏది ఏమైనా ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేస్తుంటే ఇలాంటి అధికారులు ప్రభుత్వానికి మంచి పేరు తేవడంలో వెనకబడిపోయారని గ్రామస్తులు ప్రయాణికులు చర్చించుకోవడం కోసమెరుపు

# తేనెటీగల ద్వారా రైతులకు 15శాతం దిగుబడి

**స్వచ్ఛమైన తేనె 'మగద' కంపెనీ ద్వారా విక్రయాలు**

**వ్యాపారి సిద్దిపేట వాసి దుబ్బాక నవీన్**




**తొలి అక్షరం/ఖమ్మం, అక్టోబర్ 5 :** అక్టోబర్ నుండి ఏప్రిల్ వరకు ఈ సీజన్లో తేనెటీగల ద్వారా పంటలకు 15శాతం దిగుబడి పెరిగి ఆదాయం పెరుగుతుందని మగద కంపెనీ వ్యాపారి దుబ్బాక నవీన్ తెలిపారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ సదస్సును ఖమ్మం నగరంలోని స్వర్ణ భారతి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఫామాయిల్, పొద్దు తిరుగుడు, నువ్వులు, ఆవాలు, కూరగాయలు తదితర పంటలు పూత పూసే సమయంలో తేనెటీగల ద్వారా పరపరాగ సంపర్కం పెరిగి రైతులకు 15శాతం దిగుబడి పెరిగి ఆదాయం పెరుగుతోందని నవీన్ రైతులకు అవగాహన కల్పించారు. ఇంకా పంటలో పాలు రాకపోవడం గింజ సైజు పెరగడం, పంటలో నాణ్యత పెరుగుతుందన్నారు. తేనెటీగలను ఆయా రైతుల విజ్ఞప్తి మేరకు పంటలు వద్దకు తీసుకువచ్చి పరపరాగ సంపర్కం కల్పించి పంటలకు దిగుబడి తీసుకురావడం జరుగుతుందన్నారు. పొద్దుతిరుగుడు, నువ్వులు, ఆవాలు, ఫారెస్ట్ వంటి పంటల ద్వారా స్వచ్ఛమైన తేనెను విక్రయించటం జరుగుతుందన్నారు. కలుషితం లేని ఇటువంటి తేనె తీసుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలు ఉండవని తెలిపారు. ప్రభుత్వ అనుమతులతో మగద కంపెనీ ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తేనె విక్రయాలు జరుపుతామని తెలిపారు.

# నయనతార డబుల్ ఫెర్ఫార్మెన్స్ పారితోషికం ఏకంగా రూ.8 కోట్లు




సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోలకి ధీటుగా నిలిచే హీరోయిన్ ఎవరంటే మనందరికి తక్కున నయనతార పేరు గుర్తొస్తుంది. లేడీ సూపర్ స్టార్‌గా ఆమెకు ఉన్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. ఇప్పటికీ వరుస అవకాశాలతో బిజీగా ఉండే ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం తెలుగులో మెగాస్టార్ చిరంజీవి సరసన 'మన శంకరవరప్రసాద్ గారు', తమిళంలో 'అమ్మాన్ 2' వంటి ప్రాజెక్టులతో తెరపై సందడి చేయబోతోంది. దర్శకుడు అనిల్ రావిపూడి, చిరంజీవి కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న మన శంకరవరప్రసాద్ గారు సినిమా ఇప్పటికే ఇండస్ట్రీలో మంచి బజ్‌ను సొంతం చేసుకుంది. ఇందులో నయనతార 'శశిరేఖ' అనే పాత్రలో నటిస్తోంది. ఇటీవలే విడుదలైన ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలో నయన్ పాత్ర ప్రేక్షకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని టాక్. దీని కోసం ఆమె ఏకంగా రూ.5 కోట్ల పారితోషికం తీసుకుంటున్నట్లు ఫిల్మ్ నగర్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. దసరా సందర్భంగా నయన్ లుక్‌ను రిలీజ్ చేసిన మేకర్స్, ఇటీవల కేరళలో షెడ్యూల్ పూర్తి చేసి, ప్రస్తుతం హైదరాబాద్‌లో సాంగ్ షూట్స్ జరుపుతున్నట్టు సమాచారం. ఇదిలా ఉంటే, నయనతార తమిళంలో సుందర్ సి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'అమ్మాన్ 2' సినిమాలో నటిస్తోంది. ఇందులో ఆమె మళ్లీ అమ్మవారి పాత్రలో దర్శనమివ్వనుంది. మీనా, రెజీనా, యోగి బాబు తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై డాక్టర్ ఐష్వర్య గణేష్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో నయనతారకు రూ.3 కోట్ల రేంజ్‌లో పారితోషికం అందినట్లు టాక్ ఉంది. తెలుగులో రూ.5 కోట్లు, తమిళంలో రూ.3 కోట్లు %–% ఈ రెండు సినిమాలకే మొత్తం రూ.8 కోట్ల రెమ్యునరేషన్తో నయనతార దూసుకుపోతున్న విషయం ఖాయం. ఈ స్థాయిలో పారితోషికం అందుకుంటున్న నటీమణులు చాలా తక్కువగా ఉండటంతో, నయన్ మరోసారి తన స్టార్డమ్‌ను మరోసారి నిరూపించుకుంటోంది.

# హీరో సుహాస్ సినిమా షూటింగ్‌లో ప్రమాదం




హీరో సుహాస్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం మండాడి. జాతీయ అవార్డు గ్రహీత వెట్రి మారన్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో తమిళ నటుడు సూరి విలన్ గా నటించనున్నాడు. అదే తమిళ్ వెర్షన్ లో సుహాస్ విలన్ గా నటిస్తుండగా, సూరి హీరోగా యాక్ట్ చేస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చెన్నై తీర ప్రాంతంలో శరవేగంగా జరుగుతోంది. అయితే తాజాగా ఈ సినిమా షూటింగ్ లో అపశ్రుతి జరిగింది. ఈ చిత్ర షూటింగులో భాగంగా కొన్ని సన్నివేశాలను సముద్రంలో చిత్రీకరిస్తుండగా, సాంకేతిక నిపుణులు ఉన్న పడవ ప్రమాదవశాత్తూ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కోటి రూపాయల విలువ చేసే కెమెరాలు, ఇద్దరు వ్యక్తులు నీట మునిగిపోయారు. రామనాథ పురం జిల్లా తొండి అనే సముద్రతీర ప్రాంతంలో ఈ ప్రమాదం సంభవించింది. అయితే, యూనిట్ సభ్యులు నీట మునిగిన వ్యక్తులను రక్షించడంతో ప్రాణ నష్టం తప్పింది. అయితే ఈ ప్రమాదంలో కోట్ల రూపాయల విలువైన కెమెరాల సహా ఇతర సామాగ్రి నీట మునిగిపోయాయి. మండాది సినిమాకు మతిమారన్ పుగళేంది దర్శకత్వం వహిస్తున్నాడు. ఇన్ఫోటైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తోన్న ఈ సినిమాకు వెట్రిమారన్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సుహాస్, సూరిలతో పాటు మహిమా నంబియార్, సత్యరాజ్, అచ్యుత్ కుమార్, రవీంద్ర విజయ్ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ స్వరాలు సమకూరుస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి మరిన్ని అప్డేట్స్ రానున్నాయి. కాగా ఇటీవలే రెండోసారి తండ్రిగా ప్రమోషన్ పొందాడు హీరో సుహాస్. అతని భార్య లలిత పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. సుహాస్–లలితలది ప్రేమ వివాహం. ఏడేళ్లు పాటు ప్రేమించుకున్నారు కానీ పెద్దలు నో చెప్పేసరికి 2017లో రహస్యంగా పెళ్లి చేసుకున్నారు. గతేడాది జనవరిలో సుహాస్ భార్య లలిత మగబిడ్డకు జన్మనిచ్చింది. ఇప్పుడు మరోసారి వీళ్లకు కొడుకు పుట్టాడు. దీంతో సుహాస్ కుటుంబంలో సంతోషం వెల్లివెరిసింది.

# తండ్రి క్రికెటర్ తల్లి టాప్ హీరోయిన్



ప్రస్తుతం సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వడం చాలా సులభమే. కానీ వచ్చిన విజయాన్ని, స్టార్ డమ్ కాపాడుకోవడం చాలా కష్టమైన పని. సోషల్ మీడియా ద్వారా సినిమా అవకాశాలు పొందిన చాలా మంది ఇప్పుడు సినిమా ఆఫర్స్ తగ్గిపోవడంతో తిరిగి నెట్టింట సందడి చేస్తున్నారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ మాత్రం సినిమాపై ఆసక్తి, నటనపై ఇష్టంతో సినీరంగంలోకి అడుగుపె ట్టింది. ఇప్పటికే ఇతర రంగాలలో పనిచేసేవారు సినిమా ప్రపంచంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ హీరోయిన్ సైతం ఒకప్పుడు రూ. 18000 జీతంతో బ్యాంకులో పనిచేసింది. ఆమె తండ్రి ప్రముఖ క్రికెటర్. తన ఉద్యోగాన్ని వదిలి సినిమాల్లో నటించడం ప్రారంభించింది. ఇప్పుడు ఆమె టాప్ హీరోయిన్. ఆమె మరెవరో కాదు.. బాలీవుడ్ హీరోయిన్ సోహా అలీ ఖాన్. భారత క్రికెట్ జట్టు తరపున కొన్ని మ్యాచ్‌లు ఆడిన మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ కుమార్తె సోహా అలీ ఖాన్. బాలీవుడ్ సినిమాలో ప్రసిద్ధ నటి షర్మిలా ఠాకూర్, మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ భార్య. వారి కుమారుడు సైఫ్ అలీ ఖాన్ బాలీవుడ్ సినిమాల్లో టాప్ హీరో. తల్లి, సోదరుడు ఇద్దరూ సినిమాల్లో ఉన్నప్పటికీ సోహా మాత్రం సినిమాలపై ఆసక్తి లేదు. సోహా లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో చదువుకుంది, తరువాత ముంబైకి వచ్చి ఒక అంతర్జాతీయ బ్యాంకులో రూ. 18,000 జీతంతో పనిచేసింది. అదే సమయంలో, ఆమె ముంబైలో నివసించిన ఇంటి అద్దె రూ. 17,000. అయితే, ఆమె తన స్వతంత్ర జీవితాన్ని పరిగణనలోకి తీసుకుని ఆ ఉద్యోగం చేస్తూనే ఉంది. ఒక సమయంలో సినిమాపై ఆసక్తి పెంచుకుంది. సినిమా అవకాశం కోసం మోడలింగ్ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. 2004లో విడుదలైన 'దిల్ మాంగ్కే మోర్' (2004) చిత్రంలో నటించే అవకాశం అందుకుంది. ఇందులో సోహా అలీ ఖాన్ షాహిద్ కపూర్‌కు జోడీగా నటించింది. ఈ చిత్రానికి ఆమెకు రూ. 10 లక్షల పారితోషికం తీసుకుంది. ఆ తర్వాత వరుస ఆఫర్స్ అందుకుంది. హిందీలో అనేక చిత్రాల్లో నటించి మెప్పించింది. ఆమె 2015లో నటుడు కునాల్ కెమ్ముని వివాహం చేసుకుంది. సోహా అలీ ఖాన్ చివరిగా బాలీవుడ్ చిత్రం సురులి 2లో నటించింది.

# యూట్యూబ్‌లో అదరగొడుతున్న 'ఏమి మాయ ప్రేమలోన' మ్యూజిక్ ఆల్బమ్





అకీ క్రియేటివ్ వర్క్స్ పతాకంపై రూపొందిన 'ఏమి మాయ ప్రేమలోన' అనే మ్యూజిక్ ఆల్బమ్‌కు యూట్యూబ్‌లో అద్భుతమైన ఆదరణ లభిస్తోంది. దసరా కానుకగా విడుదలైన ఈ సాంగ్ భారీ వ్యూస్‌ను సాధిస్తూ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఆల్బమ్‌లో అనిల్ ఇనుమడుగు హీరోగా నటించగా, వేణి రావ్ హీరోయిన్‌గా నటించింది. ముఖ్యంగా, అనిల్ ఇనుమడుగు ఇందులో కథానాయకుడిగా నటించడంతో పాటు, ఈ పాటకు సాహిత్యం (లిరిక్స్) అందించడం మరియు దర్శకత్వం వహించడం విశేషం. మార్క్ ప్రశాంత్ అందించిన సంగీతం, దిన్కర్ కలవుల మరియు దివ్య ఐశ్వర్య గానం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి. కేరళలోని సుందరమైన లొకేషన్స్‌లో చిత్రీకరించబడిన ఈ పాట.. కేరళలో బోటు నడిపే ఒక అనాథ కుర్రాడి జీవితంలో, మేఘాలు కమ్ముకున్న రోజు తారసపడిన ఓ అమ్మాయి ప్రేమని గెలుచుకునే సున్నితమైన ప్రేమ కథాంశంతో తెరకెక్కింది. సినిమాటోగ్రాఫర్ శ్రవణ్ పనితనం ఈ ఆల్బమ్‌కు హైలైట్‌గా నిలిచింది. కేరళలోని లొకేషన్స్‌ను ఆయన చూడముచ్చటగా చూపించారు. ప్రతి ఫ్రేమ్‌ను రిచ్‌గా, కనుల విందుగా మలచడంలో ఆయన విజయం సాధించారు. అనిల్ మరియు వేణి రావ్ జోడి స్క్రీన్‌పై చాలా సహజంగా నటించి మెప్పించారు. సుమారు పది నిమిషాల నిడివి కలిగిన ఈ ఆల్బమ్‌ను అకీ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌లో యువ నిర్మాతలు అజయ్ మరియు విష్ణు ఎక్కడా రాజీ పడకుండా నిర్మించారు. కాన్సెప్ట్, డైరెక్షన్, సినిమాటోగ్రఫీ అన్నీ బాగుండటంతో ఈ పాట యూత్‌ని విశేషంగా ఆకట్టుకుంటోంది.

# ఓ పక్క రీయూనియన్ మరో పక్క ఇద్దరికీ కొత్త షెడ్యూల్

అగ్ర హీరోలు మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేశ్ ఒకే ఫ్లైట్‌లో ప్రయాణించారు. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. 80వ దశకంలో వెండితెర వేదికగా ఆడిపాడి అలరించిన దక్షిణాది, ఉత్తరాది నటీనటుల ం దరూ ఒకేచోట కలుస్తూ సరదాగా గడుపుతుం టారు. అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుం టారు. దీనికి '80' రీయూనియన్' అనే పేరు పెట్టారు. ప్రతి ఏటా చెన్నై, హైదరాబాద్, ఊటీ ప్రాంతాల్లో ఏదో ఒక చోట ఈ వేడుక నిర్వహి స్తుంటారు. అక్కడికి వెళ్తూ చిరంజీవి, వెంకటేశ్ ఫొటోకు ఫోజ్ ఇచ్చారు. సుహాసిని, రాధిక ఈ వేడుక బాధ్యతలు తీసుకుని నిర్వహిస్తుంటారు. 20 నుంచి సెట్స్‌లో వెంకటేశ్..ఇక సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం చిరంజీవి అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా రూపొందుతోంది. చిత్రీకరణ జెట్ వేగంగా నడుస్తోంది. సంక్రాంతి కానుకగా ఈ చిత్రం ప్రేక్షకు ముందుకు రానుంది. ఇందులో వెంకటేష్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆ పాత్ర కథను మలుపు తిప్పే పాత్రని దర్శకుడు ఇప్పటికే చెప్పారు. ఈ సినిమా కొత్త షెడ్యూల్ అక్టోబర్ 6 నుంచి మొదలు కానుంది. ఇప్పటి వరకూ జరిగిన షెడ్యూల్స్‌లో ఇదే పెద్ద షెడ్యూల్ అని తెలుస్తోంది. దీనిలో చిరంజీవి, వెంకటేష్ పై సన్నివేశాలను కూడా తెరకెక్కించనున్నారని తెలిసింది. అక్టోబర్ 20 నుంచి వెంకటేశ్ సెట్స్‌లో అడుగుపెట్టనున్నారు. ఈ షెడ్యూల్‌తో ఆల్మోస్ట్ షూటింగ్ పూర్తవుతుంది. ఈ చిత్రంలో నయనతార కథానాయిక. గా ఆమెపై సాగే మీసాల పిల్ల' అంటూ సాగే పాట ప్రోమోను విడుదల చేశారు. ఈ పాటను ఉదిత్ నారాయణ పాడారు. భీమ్స్ సంగీత దర్శకుడు.



# ఎప్పటికప్పుడు నేర్చుకోవాలి అప్రమత్తంగా ఉండాలి



నేను సినిమా రంగానికి వచ్చినప్పుడు నాకు ఏదీ తెలియదు. మనసుకు ఎలా అనిపిస్తే అలా నటించేదాన్ని. ఆ తర్వాత నటనకు కొన్ని టెక్నిక్స్ ఉంటాయని తెలిసింది. పుస్తకాలు చదవడం మొదలు పెట్టా. వీడియోలు చూసేదాన్ని. ముంబాయిలో నాటక రంగంలో పనిచేశా. ఎప్పటికప్పుడు నేర్చుకోపోతే ప్రేక్షకులకు బోర్ కొడుతుంది. మనం పాతబడిపోతాం' అంటున్నారు హీరోయిన్ రాశీఖన్నా. ప్రస్తుతం తెలుగులో 'ఉస్తాద్ భగత్‌సింగ్', 'తెలుసు కదా' చిత్రాలతో బిజీగా ఉంది. 'తెలుసు కదా' త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రాశీఖన్నా ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. తెలుగు వచ్చేసింది. కొంతగ్యాప్ తర్వాత తెలుగులో చేస్తున్న సినిమా 'తెలుసు కదా'. చాలా ఎగ్జైటింగ్‌గా ఉంది. నాకు హైదరాబాద్‌లో ఇల్లు ఉంది. వచ్చిపోతూ ఉంటాను. ఇక్కడ షూటింగ్ జరుగుతూ ఉంటే పుట్టింటికి వచ్చినట్లు అనిపిస్తోంది. తెలుసు కదా సినిమా టీజర్‌కు మంచి స్పందన రావడం ఆనందంగా ఉంది, ఇక తెలుగు భాషపై పట్టు రావడానికి కారణం.. చాలాకాలంగా తెలుగు ఇండస్ట్రీలో ఉన్నా కదా! తెలుగు వచ్చేసింది. తెలుగే కాదు.. తమిళం, హిందీ కూడా బాగా వచ్చు. ప్రేక్షకులతో నేరుగా కనెక్ట్ కావటానికి భాష చాలా ముఖ్యం. అంతేకాదు... ఇది ఆయా భాష ప్రేక్షకులకు ఇచ్చే కనీస గౌరవంగా భావిస్తా. టాలీవుడ్‌లో హీరోయిన్లకు చాలా గౌరవం ఎక్కువ. ఆదరణ కూడా ఎక్కువ. వర్క్ అట్మాస్ఫియర్ బావుంటుంది. పైగా కాల్షీట్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల దాకానే ఉంటుంది. బాలీవుడ్, తమిళ పరిశ్రమలో కాల్షీట్ పన్నెండు గంటలు ఉంటుంది. అందువల్ల ఎక్కువగా అలసిపోతాం. అంతేకాకుండా ఇక్కడ ఇంకో విషయం కూడా చెప్పాలి. తెలుగు ప్రేక్షకులకు నా పట్ల అభిమానం ఎక్కువ. నేను ఇతర భాషల్లో చేసిన సినిమాలను కూడా వారు ఆదరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపిస్తూ ఉంటారు. అలాంటిదేమీ లేదు. బాలీవుడ్‌లో దక్షిణాది నటీనటులను తక్కువగా చూస్తారా అని చాలామంది అడుగుతారు. కానీ నాకు అలాంటి ఫీలింగ్ ఎప్పుడూ రాలేదు. అంతేకాదు, ఓటీటీ వచ్చిన తరువాత భాషపరమైన సమస్యలు తొలగిపోయాయి. ఇక్కడ హిందీ సినిమాలు, వెబ్ సిరీస్‌లు చూస్తున్నారు. అక్కడ దక్షిణాది సినిమాలు చూస్తున్నారు. ఓటీటీలు వచ్చిన తర్వాత మంచి నటులకు అన్ని భాషల్లోనూ అవకాశాలొస్తున్నాయి. ప్రమత్తంగా ఉంటా. లేకపోతే. కథల ఎంపికలో చాలా జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటా. నా పాత్ర, ఎలా ఉందనే విషయంపైనే ఎక్కువ దృష్టి పెడతా! కొన్నిసార్లు డైరక్టర్లు వచ్చి కథలు చెబుతారు. వాళ్ల దగ్గర స్క్రిప్ట్ ఉండదు. అలాంటప్పుడు చాలా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. కొన్నిసార్లు ఇతర కారణాల వల్ల కూడా ప్రాజెక్ట్‌లు ఓకే చేస్తా. కొందరు డైరక్టర్లకు మంచి దార్శనికత ఉంటుంది. అలాంటప్పుడు ఎలాంటి సమస్య ఉండదు. వారు చెప్పినట్లు చేసేస్తాను. కొందరు సలహాలు అడుగుతారు. నాకు తెలిసింది చెబుతా. ఇప్పుడు వెబ్ సిరీస్‌ల ట్రెండ్ నడుస్తోంది. వెబ్ సిరీస్ పాత్రల్లో అనేక కోణాలు ఉంటాయి. వాటిని చూపించటానికి ఎక్కువ సమయం ఉంటుంది. సినిమాల్లో అంత సమయం దొరకదు. అయితే నాకు సినిమాలంటేనే ఇష్టం. నాకు హారర్ జానర్ సినిమాలంటే చాలా ఇష్టం. దానితోపాటు మైథాలజీ, యాక్షన్ సినిమాలు కూడా చేయాలని కోరిక.